రాధామాధవ సంవాదము

కర్త:

వెలిదిండ్ల వేంకటపతి.

యస్. అప్పలస్వామి అండ్ సన్సు

పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు.

రాజమండ్రి.

1949

వెల 1-0-0

గౌతమీ ముద్రణాలయము
ఇన్నీసుపేట - రాజమండ్రి.
21-2-49 - 1000.

గీ. వదియె చతురంగబలములై యతిశయిల్ల, మొల్లమై యున్నవ్రేపల్లె నల్లికొన్న
ఫలితవనములు కోటలై పరిఘవిల్లు, నందుఁ జెలువొందు నందుఁ డానంద మొంది. 7

క. ఒకపశువుఁ బ్రోచువానికి, సకలఫలంబులును గల్గు సంతతమును కో
టికిమించుపశుగణంబులఁ, బ్రకటంబుగఁ బ్రోచు నతనిఫల మే మందున్. 8

గీ. అతనిపుణ్యంబునన్ లేక యతనిపుణ్య, పత్నియగు యశోదాదేవిభాగ్యమున నో
కృష్ణుఁ డుదయించె వారి కింకేమి తెలుప, జలజనయనునిభక్తవాత్సల్యమహిమ. 9

చ. చిగురులపాదము ల్కళలఁజిక్కెడువ్రేళ్ళు నోయారిపిక్కలున్
జిగితొడ లందపుంబిఱుఁదుఁ జెన్నగుబొజ్జ వెడందఱొమ్ము బా
గగుకరము ల్సునంగళము నద్దపుఁజెక్కులు నవ్వుమోము తే
టగుకనుదోయి ముద్దుగురియన్ బెరఁగెన్ హరి యందు బాలుఁడై.

సీ. పట్టాభియోగసౌభాగ్యము ల్దిలకించి, నందుండు సంతతానంద మొందఁ
దొట్రుపల్కులు ముద్దుదొలఁకునవ్వులుఁ గాంచి, మురిసి యశోద సమ్మోద మంద
నవమోహనాంగసౌందర్యంబు భావించి, పసిగాఁపుగుబ్బెతల్ పైఁబడంగఁ
బూఁటపూఁటకు వృద్ధిఁబొందురూపముఁ జూచి, జనులెల్ల నాశ్చర్యమునఁ జెలంగఁ

గీ. దలిరువలె గోమునై మొగ్గవలెను సోగ, యై యలరువలె మృదువునై కాయవలెను
బెక్కువై పండువలె నెఱచొక్క మగుచుఁ, దేనెవలెఁ దేటయై శౌరి తేజరిల్లె 11

ఉ. అప్పుడు లేఁతప్రాయమున నాడుచు నందునిముద్దుఁ జెల్లెలౌ
కప్పురగంధి రాధ యనుకన్నియ యొక్కయనామధేయుఁ భి
న్నప్పుడె పెండ్లియాడి మగఁడంచని చూడదు వాని వాఁడు నా
యొప్పులకుప్పఁ గన్గొనఁగ నోడును వ్రీడను గొల్లవెఱ్ఱిచేన్. 12

క. వెన్నెలను జలువ పుట్టిన, చెన్నునఁ బువ్వులను దావి చెలఁగినరీతిన్
గన్నియసకలాంగంబులఁ, దిన్నఁగ నొకవింత వొడమె దినదినమునకున్. 13

క. వనిత తనుఁదానె చూచుక, తనలోఁ దా నుస్సురను విశాలై తనకున్
దనసొగసుకుఁ దనముచ్చట, కనువైనప్రియుండు లేని యారాటమునన్.

క. తొల్లి తప మేమిచేసెనొ, కొల్లగఁ బసిపాలుఁడైన గోపాలునితో
మల్లాడుచు నెల్లప్పుడు, చెల్లాటల నందు రాధ జిలిబిలితమిచేన్. 15

క. బాలుఁ డగుశౌరి నెత్తుక, హేలాగతి ముద్దులాడు నేపొద్దు వృథా
కాలక్షేపంబునకును, జాలక రాధాలతాంగి చాలవిరాళిన్.

ఉ. భావిఫలాభిలాషమున బాలుని కేమఱి కుగ్గు వెట్టఁ బె
య్యావులపాలతో జలకమార్చును దాఁ దొడనుంచి యేమిచూ
చేవనినవ్వుచున్ బయఁటచేఁ దడియొత్తి సిరామరక్షతోఁ
గావుగఁ జుక్కఁబొట్టు నొసలన్ ఘటియించి కదించు నుయ్యెలన్. 17

ఉ. నావెలలేనిమానికమ నాతొలినోముల పెట్టపంట నా
దేవుఁడ నామనోరథముఁ దీర్ప జనించినచక్కనయ్య నా
జీవనజీవనంబ యదుశేఖర యించుక నిద్ర పోఁగదే
యోవెడమాయకాఁడ! యని యుయ్యెల నూఁచును రాధ మాధవున్.

గీ. ఏమఱించి కృష్ణుఁ డిండ్లలోఁ జొరఁబడి. యున్న పాలు పెరుఁగు వెన్న నెయ్యి
కొల్లలాడుచుండ గోపిక లొకనాఁడు, దొమ్మిగూడి రాధతోడ ననిరి. 19

క. ఉట్లపయి నున్నవెన్నల, చట్లను గొంచుఁబోయి సంగాతులతో
నాట్లాడఁదొడఁగె మాబ్రతు, కిట్లా కడవెళ్ళునమ్మ యిట్లాగయినన్. 20

క. ముద్దిమ్మని బలిమిని మా, ముద్దియచే నున్నవెన్నముద్దలు గొనె నీ
ముద్దులబాలుఁడు నీ కిది, ముద్దయినన్ గొమ్మమాకు ముద్దటవమ్మా. 21

క. బంతులటంచును జెలిచను, బంతులు బిగఁబట్టి లేదు బంతి యటంచున్
గంతులువైచెను మముఁ గని, కాంతా యిటు తగునె యింతకలవారలకున్. 22

క. మందకుఁ జని రాఁగను మా, మందగమన నాఁగి నీదుమగఁ డెవఁ డనుచున్
గందువమాటల నడిగె, న్నందమె మనజాతి కిట్టి యాగడము చెలీ. 23

ఫ. నీపైన బుద్ధి తెలుపుము, నీవలనను గాకయుండె నేమె యశోదా
దేవికిఁ దెలిపెద మనఁగా, నావేళకుఁ బులిమిపుచ్చి యారాధ వడిన్. 24

క. ముద్దిచ్చును గోపాలుఁడు, వద్దను వగయాడుచున్నవార్తలు విన్నన్
గద్దించును లేదన్నను, బద్ధించును జూడకున్నఁ బరితాపించున్. 25

ఉ. ఓయి మనోహరాంగ పనియున్నది పోయెదుగాని యిట్లు రా
వోయి మహానుభావ యని యూరక పిల్చును బిల్వ నేమి రా
ధా యని యాతఁడున్ బలుకఁ దా విని నవ్వుచు వేగ నిందు రా
వోయి భుజింపఁగావలదటోయి యటంచు వచించు బాళితోన్. 26

ఉ. పడుచులతోడ నాడ పసిబాలుఁడవా వలదన్న మాన వా
గడములు కొన్ని నేర్చితివి కల్లరి వైతివి కొల్లకాఁడ వై

దుడుకులు సేయసాఁగితివి దొంగిలఁజొచ్చితి వేమి తెల్పినన్
వడిగఁ బరాకుచేసికొని వాకిటి కేగదు పిల్వఁబిల్వఁగన్. 27

ఉ. బుద్ధులు దెల్పఁబోవుగతిఁ బూనుక కన్నులు పుల్మకొంచు నే
బ్రొద్దున లేచి యిండ్లఁబడి పోయెద వమ్మక చెల్ల పిన్నవుం
బెద్దవుఁగావు బువ్వ దినిపించెదఁ జక్కనిసామి రార నా
ముద్దులకృష్ణ రార యని మ్రొక్కుచుఁ జీరును రాధ మాధవున్. 28

ఉ. అల్లుఁడ దొండపండు వలెనా యని వాతెర యాన నిచ్చు నీ
కొల్లవె పుట్టచెండు వివిగో యని చన్గవఁ బట్ట నిచ్చు రా
గిల్లి మయూరపింఛ మడిగేవని పెన్నెరు లంట నిచ్చుఁ బో
కల్లరి యంచుఁ గృష్ణుఁడు నగ న్నగి రాధ యదేమిరా యనున్.

సీ. తీరుగాఁ గస్తూరితిలకంబు దిద్దుచోఁ, గమకించి నెమ్మోము గదియఁజేర్చు
హాయిలుగా గంధంబు మెయినిండఁ బూయుచోఁ, బరికించియిక్కువల్ గరగనంటు
మెలపుగా సిగను బూవులదండ చుట్టుచోఁ, బులకించి కుచము వీఁపున ఘటించు
హారువుగాఁ గై సేసి యద్దంబుఁ జూపుచోఁ, దిలకించి తనమోముఁ దెలియఁజూపుఁ
గీ. జెలఁగి మాటాడబోవుచోఁ జెక్కు గీటు, బిలిచిపీడెం బొసఁగుచోఁ బెదవిఁగొఱలు
గదిమి పైఁబడఁ దిగుచుచోఁ గాఁగిలించు, దమిమనంబున నాఁటిరాధావధూటి. 30

క. కడిమాడ నేయుభోజన, మిడుఁ బిడికిట నిముడు వలువ లిచ్చును బెడఁగా
తొడవులు దొడుగును బడిబడి, గడెగడె కొకవింతసొగసు గావించువారిన్. 31

సీ. ఎవతెతో సయ్యాట మింటిలోన నటంచు, భయపడ నదలించు బైటనుండి
చంటిపైకొక సడల్చి జారుపైఁట ఘటించి, యేది బాగని వేఁడు నెదుటనిల్చి
వాకిట మగవారు రాకుండ నిలుమంచు, జలువకోక ధరించుఁ దలుపుమూల
దాఁగ నేరవు పల్కుదారి గాదని దూరు, వలదని మురిపాన వద్దఁ జేరు
నాఁడునాఁటికి గోపాలుఁ డీడుమీఱె, తొలుత నూనూఁగుమీసాలతోఁ జెలంగఁ
బదరి మునువలెఁ బైబక్కఁబడఁగ నళికి, బెళఁకు వగఁగుల్కు మరునికి బెదరి రాధ.

క. ఆరాధమనోజవ్యధ, నీరీతుల నిరుగుపొరుగు లెఱుఁగకయుండన్
గారాబు సేయఁ గృష్ణుఁడు, చేరక తా నది పరాకు చేయుచునుండెన్. 33

సీ. తొలుదొల్తఁ బస్నిగాపుఁగులుక గుబ్బెత యొంటి, పాలైనమోము తప్పకయెచూచుఁ
జూపువెంబడిఁ దన్నుఁ జూచి సిగ్గున నిల్వ, దలయూఁచి కోరికల్ దెలియ నవ్వు
నవ్వువెంబడిఁ బిన్ననాటిముచ్చిక లెంచి, నను నరయోదయజూడ నను చుఁ బలుకుఁ
బలుకువెంబఁడి గేలఁ బైఁటకొంగెకలించి, నునుజన్ను లాన అొమ్మునకుఁ జేర్చు

గీ. జేర్చి మునిపంట జిగిమోవిఁ జీరనొక్క, నొక్కి సొక్కించి మురకేళి ద్రొక్కఁజేయుఁ
జేసి కనుమాటి యింటికిఁ జేరనగును, సాఁగి తను గానిరీతి తనంతనుండు 34

క. ఆచిన్నెలు సవసవఁ గా, జూచాయఁగ విని చలించి ద్రొక్కిన రాధన్
జూచి యదేమే రాధా, నాచాయన్ సిగ్గువడెదు నాహరి కనియెన్. 35

సీ. చెంత నీవునులేక చింతతోఁ బవళించి, నిదురబోవుచునుండ నిన్నరేయి
కలలోన నొక్కచక్కని రాచకొమరుండు, దోఁచె నెవ్వఁ డటంచుఁ దోఁచదాయె
నొకకొంతసేపు తప్పక చూడఁజూడంగ, నీపోలికైయున్న నీవటంచు
రార కృష్ణా యని బారతోఁ జేసాఁప, నేమె రాధా యని యెదురుకొనుచు
గీ. సెనసి యేమేమొ వింతగా నింపొనర్చె, నంత మేల్కాంచి నినుఁగాంచి యదితలంచి
మురిపెమున నిన్నుఁజూడక మోమువంచు, కొంటి నాసిగ్గు నేమనుకొందు నోయి.

మ. అనినన్ బక్కున నవ్వి చిక్కితివి రాధా సాధువే యంచు నుం
టిని నీనాథునిమీఁది ప్రేమ వినఁగంటిన్ దుంటవిల్తుంట వెం
టనె యంట న్ననవింటితూఁపు లెద నంటన్ దుంట లింకేల నీ
ధ్వని వాచారసభావభావభవగాధల్ నీవగ ద్దెల్పెడిన్. 37

క. విరిదాఁపఁ దావి దాఁగునె, పరిపరి పలుకేలనిజము పలికితి వో నా
ధర వినమె "సత్యవాణీ సరస్వతి" యటన్నమాట చదువులలోనన్. 38

క. అనిపల్కు శ్రీపలుకులకును మెచ్చుచునిన్ని నాళ్ళకును నీవైనన్
మనసెఱిఁగి చిక్కఁబట్టితి, తనుఁ బో యని కృష్ణుతోడఁ దానిట్లనియెన్. 39

సీ. కండచక్కెరపానకంబు గావలెనందు, వదిగోర వేమిరా యంబుజాక్ష
రంగుబంగరుబోఁగరాలు గావలెనందు, వవి గోర వేమిరా మదనజనక
యినుకతిన్నెలమీఁద నెక్క గావలెనందు, వది గోర వేమిరా మదనరూప
తోడిబాలురతోడ నాడ గావలెనందు, వని గోర వేమిరా యమునవంద్య
గీ. తియ్యనైయున్న యలమోవి తేనె వలతొ ?
జంటగొనియున్న యలచన్ను లంట వలతొ ?
ద్రొక్కి కదసిన పిఱుఁదుల నెక్క వలతొ ?
జోడువాయక స్త్రీలతో నాడ వలతొ ?

ఆ. నీకువాడమెల్ల నిన్నరాతిరి గంటి, నమ్మచెల్ల న్నినుఁ నమ్మరాదు
నవ్వు గాదు రేయి నాప్రక్కలోనుండి, కలువరించలేద చెలుల నెల్ల.

ఉ. అందుల కాసయేని మగవాండ్రపయిం బడి దూరు వొందఁగా
నెందుకు కంటి కింపు నయింతుల నల్గుఁ బెండ్లి సేయనో

గీ. ఒంటి నెదురైన రాధ యోరోరి కృష్ణ, దాళు తాళు మటంచనఁ బాళు శౌరి
పదుగు రున్నప్పుడొకమాట పైఘటించి, తాళు తాళు మటంచనుఁ దనకుఁదానె.

చ. విడు విడు నీకొసంగ నని వేటొకబాలున కొక్కతియ్యమా
మిడిఫల మీయఁబోవ బలిమింగొని తా మొనపంట నొక్క గ్రు
క్కుఁడురస మాని సీత్కృతు లొగిం జెలఁగం దలయూఁచి చూచెఁ గే
రడమున రాధికామధుర రాగసుధాధరవీటి సారెకున్. 61

క. ఆముద్దుచూచి రాధిక, యేమటితి నదేమి చూచి తీవన నగి నే
నేను నినుఁ జూచినట్టులం, నీమనమునఁ దోఁచెఁ దెలుపు నీవని వేఁడన్. 62

చ. తెలిపెద నమ్మటంచు సుదతీమణి దుప్పటికొంగుఁ బట్టి లో
పలిపడకింటికిన్ దిగువఁ బద్మదళాక్షుఁడు మోడిమానిసిం
బలెఁ జని తెల్పుమంచనిన మంచిది పానుపుఁ జూడుమన్న ని
శ్చలుఁడయి కొంతసేపునకు జవ్వనిఁ దప్పక చూచి యిట్లనున్. 63

ఉ. మొన్న నె తెల్పలేదఁటవె మొన్నటి నిన్నటి పిన్నవాఁడ నాఁ
కొన్నను నీవు భోజనము కోరి యిడన్ వలె నెత్తిపెంచినా
వెన్నఁడు లేనిమాట లిటులేటికి నాడెదు మాటిమాటికిన్
గన్నులఁజూడు మల్లుఁడను గానఁటవే యన రాధ యిట్లనున్. 64

సీ. పసిబాలుఁ డందునా పరికింప నూరిలో, నీవు జూడనియట్టి నెలవు లేదు
పగఁ గానవందునా మగఁడు నీవే యని, నీరాకఁ గోరని నెలఁత లేదు
విన నేర వందునా విద్యలయొగగల్లు, నీ వెఱుంగనిపాటి నీతిలేదు
దయఁజూడ వందునా ప్రియముతో నయముతో, నీవు లాలింపని నెలఁత లేదు

గీ. అన్నిటను జాణవే యాదు నైన నాదు, కూర్మి నెఱుఁగనిదొక్కటే కొదవ నీకు
నీకు నీయంతఁ దోఁచని నెవరు కలిమి, వచనరచనలఁ దెల్ప నెవ్వారితరంబు. 65

ఉ. పెంచినదాన నంచుఁ దలఁపించెదు సారెకు సారె నీదు ప్రా
పెంచినదాన నౌదు నిది యెన్న రహస్యము మావిపిల్కలన్
వంచనలేక పాదినిడి వారక పోషణచేసి పెంపు గా
వించుట తత్ఫలం బనుభవింపనొ యన్యులపాలు సేయనో. 66

మ. వినరా వావుల కేమి కాముకుల ముక్ విన్నాము కన్నాము లే
నినుఁబోలంగలవానిఁ గాన మవురే నీ నేర్పు లోకంబులె

ల్లను గల్పించినధాత భారతికి యేలా గోలుఁ డై వావి గై
కొనఁడాయె న్నిటువంటిసామెతలు నీకు న్నాకుఁ గానున్న వే. 67

ఉ. లేదని యుండినన్ ఫలము లేదని దైవము దూర నేల ? నీ
కే దయరాపలేక వెనుక నీవె తలంచుక చేరఁదీవలెన్
కాదని పైకొనన్ వరుస గాదని నిన్నెద నమ్మియుంటి నీ
వే దయలేక నన్నుఁ గడ కింతపఁ దెచ్చుటఁ నేఁ డెఱింగితిన్. 68

శా. ఓహో యుత్తమ నంటె నేని నతఁ డాయుష్మంతుఁ డౌనంట నా
యూహాలోకము సామెతాయె నన వేదోక్తంబు గాదందువే
నాహా మంచిది భూమిసామికిని నాలై యుండి యత్తోట సం
దేహంబా యిది వేవమందె వినవా నీమాట నీకే తగున్. 69

ఉ. ఎన్నఁడు పెద్దవాఁ డవుదు వెన్నఁడు జాణతనంబు నేర్తు వీ
వెన్నఁడు సాధనంబు ఫలియింపగఁజేయుదు వంచు గోరి నే
నున్నది వల్లవీజనుల యుల్లముఁ జల్లగఁజేసి మెచ్చుకొం
చు న్నవవింటివానిపని చూలు పెట్టుట కా మనోహరా.

ఉ. భూషణభూషితాంగ పరిపుల్లసరోరుహనేత్ర నీకు సం
తోషము వచ్చినప్పుడె నను దయజూతువు గాక యూరకే
దోషమటంచు నన్నిటులఁ ద్రోయకు నేనిఁక మాన నీవపు
ర్వేషవిలాసమేఘము ధరించెద మత్కుచపర్వతంబులన్. 71

క. విను కాకుండిన వేళా, తనువున నినుఁ జెట్టఁబట్టఁదలఁచెద నపుడున్
వినవేమి వావివరుసలు, తనువులకర్మంబె జీవధర్మము చెప్పుమా. 72

వ. అనిన నబ్బాలికామణికి గోపాలచూడామణి యిట్లనియె.

ఉ. క్రమ్మర యెన్నిపల్కెదవు కానివిపోనివి గుంపుసేసి వే
దమ్ములు నీతులుం దగవు ధర్మము శాస్త్రములున్ స్మృతుల్ పురా
ణమ్ములు నీకుఁ జక్కనయినన్ వినువారికిఁ జక్కనౌనె నీ
వమ్మరొ యూరివారలకుఁ జాటవలెంగద నేఁడు ముందుగన్

ఉ. మంచితనాన వల్దనినమాటలు నీకెగబోఁత అయ్యె నా
నంచు భవత్ప్రియంబునకు నై వినినం గొలగా దిదేల నీ
కించుకవల్ల నేమి యొకయించుక వావి దలంచుకొమ్మ ను
న్నించుము నన్ను ముచ్చటయు నేస్తముఁ జాలదె రాధకామణీ. 75

ఉ. వెంటనె పాప వేల యవివేకము గట్టెదు వావి గాదు వ
న్నంటను మన్న అంతులిడి యల్లువిమంచితనంబు లేదు పొ
మ్మంటివి యత్తనేయుపని కాఅడి లేదనుటే నిజంబు నీ
వంటియభిజ్ఞురాలి కిటువంటివి యుంచి వొకో తలంపఁగన్. 76

గీ. అవనిఁ గాంతలు స్వేచ్ఛావిహార లగుట, తెలిసియే కాద బ్రహ్మ విధించినాఁడు
మగువకొక్కఁడె మగవాఁడు మగఁడుగాఁగ, రాధయిది ధర్మశాస్త్రవిరోధముగద.

వ. అనిన గోపాలగ్రామణికి రాధికావధూమణి యిట్లనియె.

క. మహిఁ దేహ సుఖ మెఱుంగక, తహతహపడి పరసుఖంబుఁ దాఁ గన కిహమున్
నహి పరము న్నహి యైతే, సహజను యామగనిఁ గొల్వఁ జలమో ఫలమో. 78

మ. గతి వీడంచును బిన్ననాఁడు తమవేడ్కన్ బెద్ద లొప్పింతు రె
వ్వతె కెవ్వాఁడు మగండు కానరు మనోవాక్కాయకర్మంబులం
బతి యెవ్వాఁడని తోఁచె వాఁడె పతిగా భావించునాలే పతి
వ్రత నాసమ్మత మీమతంబు చెడుత్రోవన్ బోవ నే నెట్టినే. 79

క. ఒక్కటిగల దైన మనో, వాక్కాయములందుఁ బెద్దవారలత్రోవల్
ద్రొక్కక మక్కువ నొక్కఁడె, దిక్కని దక్కినదియే పతివ్రత తలఁపన్. 80

క. మగఁడు మగండని మగువలు, తగవులు నడపినను గాక తమ రొల్లనిచో
నగుఁ గాదని దండించునె, తగవున ధర్మాసనమునఁ దగి మగఁ డోహో. 81

క. నిను నాఁ గాదన నేమో, యన వెఱతును గాని మిగిలినందులకైతే
ననువారు వీరు నాఁగా, దనఁగాఁ బనియేమి యొకరికై బ్రతికెద నే. 82

చ. బుడుతవు నీ వసద్దతనముల్ బచరించెదు బుజ్జగించి నే
నడిగినఁ బాపమంచనెర వంతిక నీకుఁ బనేమి నీకుఁ గా
బడిబడి బాలనాఁడు మఱి పాలును నుగ్గిడునాఁడు నుగ్గునున్
నడపుచు నేనె పెంతునట నాకు స్వతంత్రత లేకపోయెనే. 83

చ. పలుకుల కేమి యేనగను బల్కఁగఁ జాలవు నిన్ను మించి యు
క్తులు పచరింప నాతరమె, తొల్లిటివారలయాడికోలు మా
టలెకద పల్కఁబోయిన నొడంబడికల్ పనిగావు నాపయిన్
చలమొ ఫలంబొ యేల కరసానలబెట్టెదు మాత్రికంబులన్. 84

ఉ. పాపము పుణ్య మేర్పఱుపఁ బాల్పడినాఁడవె నీవు నీకు నీ
పాపము లేల నీకొలకుఁ బైబడి దీనత నొందజేసె నా

పాపము నిన్నుఁ గూడఁగలభామల కబ్బెను బుణ్య మిందుపైఁ
బాపము పుణ్యముం గలదె భావమునన్ బరికించి చూడఁగన్. 85

శా. పో నామాటలు పూర్వపక్షములుగాఁ బోనాడి పోనాడి యా
నా నీమాటలె నిల్పుకొంటి వవి సిద్ధాంతంబుగాఁ జేసి నీ
తో నింకేటివితండముల్ పలుక నేర్తు న్నేఁటితో నిగ్రహ
స్థానం బ్రతిని నీవి దెల్పుపలుకే శాస్త్రంబు తర్కింపఁగన్. 86

క. శృంగారకవితవంటిది, యంగన కడుఁ బ్రేమచేత నానందముతో
నంగీకరించినం దగు, భంగంబున గోర్వఁగలదె భావజ్ఞనిధీ. 87

చ. లలితుఁడ వౌదు వంచు మొదలన్ జదివింపిన దెల్ల నేఁటికిన్
గలిగెను గాళ్ళపైఁ బడినకామినిఁ గాదని వాద వాదలన్
గలమగవాం డ్రకాళ్ళఁ బడఁగాఁ జదు వున్నది మాటలేల నన్
సోలపునఁ గూడరా మనసు తీఱఁగఁ జల్లనిమాటలాడరా. 88

క. అల్లుఁడ వైనందులకున్, జెల్లుగ నుపకార మొకటి సేయుము నామే
నెల్లఁ గడుఁ గ్రాఁగుచున్నది, చల్లనినీమేన నొత్తి చల్లార్పు మిఁకన్. 89

గీ. నన్నుఁ దాఁకినపుడె నామేని కాఁకలు. నిన్ను సోఁకు ననుచు నెన్నవలదు
నిన్ను సోఁకఁబోదు నిను మున్న కూడిన, మందపవనులతనువులందుఁ గాక.

చ. ఇపుడు మదీయవాక్యముల కీకొనవో యని డెందమూరకే
తెపతెపఁ గొట్టు కాడ్డడిఁ బడింబడిగా నిదె చూడు మంచు న
చ్చపలమ్ము గాక్షి లేచి యలసారసలోచను కేలుఁదమ్మి నం
దపుటురమందు మోపుకొని తల్పు బరాలవ మూసి కృష్ణునిన్. 91

ఉ. గొబ్బున శయ్యకున్ దిగిచి గుత్తపుటబ్బురపుబ్బుసిబ్బెపుం
గుబ్బ లురంబునం దలమి క్రమ్ముచు మెచ్చుచు మోవి తేనియల్
జొబ్బనఁ జాఱఁ గాఁగొనుచు సొక్కుచు ముద్దులఁ గొల్లలాడె త
బ్బిబ్బయి కొంతసేపు చెలి ప్రేమ నదేమనుచున్ వచింపకన్. 92

గీ. అత్త మల్లాడునప్వ దయ్యంబు జాత్యుఁ, దూరకుండుట సరిపోలకుంట గాదు
పరవశతచేత నేమియు బదులు సేయ, మనసులోఁ దోచకుండిన యునికి గాని. 93

సీ. మొదలఁ బుక్కిటిపిడె మొసఁగి యెంగిలి గాదె, మంచిదిమ్మనుచు నిప్పించుకొనును
తానె గుబ్బ లురంబు నాని తోసము ద్రొబ్బ, మంచని కేలఁ బట్టించుకొనును
పలుమోపితిప్పారు బదులైనఁ బరిహార, మంచ కెమ్మోవి నొక్కించుకొనును
పరవశయై ప్రొక్కమలచితి నేఁ బెద్ద, నంచని మరల ప్రొక్కించుకొనును

గీ. ఒకటి చెలిగోర శౌరి దా నొకటిగోర, గొమరుబ్రాయంపుధనమెల్లఁ గొల్లలాడి
రిద్దఱును దోడుదొంగలై యింక మరుని, కేళిలంచంబు నిత్తురో యెఱుఁగరాదు.

సీ. కనుబొమల్ ముడివెట్టుకొని నీవు నే నంచు, వరుసవెంబడుల కైవాదులాడి
యాయతంబై నిల్చి యటు కేల నొడ్డుక, విరులబంతులతోడ వ్రేటులాడి
యాయముల్ దాఁకి హా యనినొచ్చి రోషాన, మురళించిగోళ్ళచే నఱకులాడి
కెరలి చేపట్లైనఁ గ్రింద మీఁదయి పోర, నిగువుతో సందీక పెనఁగి కూడి
బడలి సొక్కుచు సోలుచుఁ బాన్పుమీద, బడుచు లేచుచు మరలఁ బైఁబడుచునుండి
రిద్దఱును గొంతసేపు పెన్నద్దులగుచు, జిగురువిలుకానిబిగుదు మాప్తిలసంగ. 95

వ. ఇట్లు పెనంగుచు ననంగసంగరారంభమున నిద్దఱుం జొరక యగరుఘుసృణంబుల గుబులుంకొను కమ్మకస్తూరితావులం బొనుగువడి కొంతవడిఁ జిత్రరూపంబులకైవడి గదలకుండి రంత నగ్గోపికాకాంతునిం గవయుతమకంబున నక్కాంబుకంఠి యిట్టట్టు గొట్టుకొఁదుచు నతఁడు గదిసినఁ గదియనీక యవాంతరలజ్జాభరంబున దాఁపురంబులం బెట్టుచు నటిటు గుట్టునం జిట్టాడి బట్టినం దట్టిపైచి యొయ్యనొయ్యనం బయ్యెదకొంగుఁ దిగిచి యుబికివచను మిట్టల కట్టకేలనుఁ గేలుసాచినం బట్టిక చిట్టాడుచు పట్టువిడుపుల చిట్టకంబులను వేగిరింపక యేమఱించి లాలించి కౌఁగిలించినం గృష్ణుండు గదిమియదుముచు, నుదుటునిబ్బెంపుటుబ్బు గబ్బిగుబ్బ లురమ్మునం గ్రుమ్మి సొమ్మసిల హా యని కనుదమ్ములం దేలైచుచు, మోహంపువగలను మోము మోమునంజొనుపవచ్చినం దప్పించి యొప్పక యవ్వల నివ్వలఁ ద్రిప్పియుబ్బిన యొడలం గొబ్బునం జొబ్బనఁజాఱఁగా వాతెరఁ గ్రోలిన నఱగన్నులైచుచు బెండువడి మునింగి విడువిడు మని విదళించి బదులు తెమ్మని పెదవి మొదలానం బొదివి యాని నాలుకచేఁ బైపైఁ బెణుకుచు, చూచకుమని డాకేలఁ గ్రేగన్నులం మొగిచి నలకేలఁ జనుముక్కులు పులిమి బలిమిం దక్కితివని నురుక్కనం జొక్కఁ తేర్పడ నొక్కుచు, మక్కువను గోటఁసోకులం బొక్కిలి నిమిరి యవ్వలఁ దడవఁగడంగినఁ దడంబడుచు, మెడబలిమితనంబున మోహరంబుగ దేహంబు లాహిరింగొను తెఱంగునకుం గఁలగి కన్మోగిచి నగుచు, నఖంబులఁ జెక్కిలి మీటుచు, తెమ్మతెమ్మని కమ్మవిల్తుని కేళికిం బయికొల్పిన మెలఁకువలం గవకవలు చెవులం దవులం జొనిపి తనివిదీఱక విడివడక యొకతెల్లం గలయుం గరఁగించితి వేడ నేర్చితి? నవ్వ తెమీఁదఁ బరాకునం బడలితి? వలసితి, విద్దిరా సుఖానందం, బిదిరా వింతచందం, బని పయ్యెదకొంగునఁ జెమట తడనెడం దుడుచుచు, బొమలం ముడుచుచు, నన్నుం జూడకుమని చివుక్కనం బయికొని. యంతకంతనుఁ గందుకంబాడు కైవడిం దూఁగాడుచు, మఱియునుం బాతరలాడుకీతులం గులుక్కుచు, నల్లనల్లన లకుముకి

తెఱంగునం గెరలుచు, నప్పటప్పటికి నా ముద్దు లద్దంబునీడలం జూచుచు, నిట్లు నేసెద విది యెట్లు మఱతురా యని భావవిరహంబు దోఁపఁ గొంతవడి నిశ్చలంబుగ నుండి తలయూఁచుచు, రాలుపువ్వులం గ్రమ్మ చెమటయు జాఱుక్రొమ్ముడియు నెఱుంగక యుండందు వింతపిలుపులం బిలుచుచుఁ గంతుసాయుజ్యంబందు చందంబున దనువు లేకిభావంబుగా నంటుకొన ప్రాలుచుఁ బ్రేమాతిశయంబునం జొక్కుచుఁ, గరంగుచు, నమ్మాధవుండు రాధికాపుంభావసంభోగశృంగారక్రీడానందసాగరంబున మునుంగుచుం, దేలుచుండె నంత.

చ. తెలతెలవాఱఁజొచ్చె నలుదిక్కులు విచ్చె శుకపికావళుల్
కలకలఁ గూయఁజొచ్చె మతి కంతుఁడు విల్ రతిచేతి కిచ్చెఁ దే
టులరొద హెచ్చె జక్కవకుటుంబము విచ్చె సమీరుఁ డంత క్రాం
తులను ముదంబుఁ దెచ్చె మది నొచ్చె విటీవిట చోరకోటికిన్. 97

సీ: మినుకుఁజుక్కల గోటి చెనకు లేదవి కృష్ణ !, యదిగదా నీ వెలుంగుదువు రాధ!
సొంపుకన్నుల నిద్రమంపు లేదవి కృష్ణ !, యదిగదా నీ వెలుంగుదువు రాధ !
కెంపువాతెరఁ బచ్చికెంపు లేదవి కృష్ణ !, యదిగదా నీ వెలుంగుదువు రాధ !
నును మేనఁ జిలుగాజినొక్కు లేదవి కృష్ణ !, యదిగదా నీ వెలుంగుదువు రాధ !

గీ నిన్న మొన్నటివాఁడవు కేఁడు చూడ, కేడ నేర్చితి వీమాట లీవు కృష్ణ !
నాకు నాశ్చర్యమైనది నీకుఁ దెల్ప గూడ దదిగదా నీ వెలుంగుదువు రాధ !

క. అని యొండొరు లిటులాడుచు, దినదినముల్ గలసి యొరులు దెలియక యుండన్
గనుమాటి తిరుగుచుందురు, కనఁబడిరిక వారి ప్రొంకుఁగావింతు రొగిన్. 99

సీ. తనమోవి పంటికొద్దికి జాఱనొక్క, గినుకతో విదళించుకొని పెనంగుఁ
బెనగినఁ బోనీక బిగికౌఁగిటఁ గదింప, విడువిడు మనుచు నల్గడలఁ జూచుఁ
జూపు వెంబడి నోరించుక నీవిఁ జేనంట, దుడుకు మానవటంచు బెదలఁబోవుఁ
బోవుచో నొడిసి పో పొమ్మంచు దమింప, నోడిపిమ్మట జంటనుండ వెఱచు

గీ. వెఱచి వెఱవక తెగువచే జెదలమఱచు, మఱచి మఱవని తెలివిచే మగుడఁ దలచుఁ
దలఁచి తలఁపని తలపుచే దగులుపడుచు, పడుచుదనమునఁ దిరుగుఁ బైఁబడుచు రాధ

ఉ. కూరిమిఁ గొన్నినాళ్లిటులఁ గోపసుతుండు చెలంగుచుండి యే
మేర తలంపునంబడెనొ మెల్లన రాధను నిద్రవుచ్చి వా
ర్వారల కెల్లనుం దెలిపి రాతిరి వేకువజాము వేళ న
క్రూరుని వెంబడిన్ మధురకుం జని వేడుక నుండె నయ్యెడన్. 101

వ. అనిన నవ్వలివృత్తాంతంబుఁ జెప్ప మనుటయు.

శా. వీక్షామాత్రఫల ప్రదప్రళయకావేరీ మహాపట్టణా
ధ్యక్షా ! శంకరపద్మనాభరఘునాథామాత్య గోపాలకా
దిక్ష్మాశంకరసోదరాగ్రజపదాత్మీయాఢ్య ! వాఙ్మంజరీ
సాక్షాన్నందకుమారపాదయుగ పూజాలబ్ధ భాగ్యోదయా ! 103

క. గంధేభగామినీకుచ, గంధాంకితవక్ష ! భాగ్యకలితకటాక్షా !
బంధురహయసింధురజయ, బంధురనయకీర్తి ! వంశ పావనమూర్తీ ! 104

తరల. మధురభాషణ ! మంజుభూషణ ! మాన్యసజ్జనపోషణా !
కథితవర్తన ! కీర్తినర్తన ! కాంక్షితాచ్యుతకీర్తనా !
ప్రథితలక్షణ ! బంధురక్షణ ! భాగ్యదాయకవీక్షణా !
మథితఘోరవిపక్షసార ! విమానితస్థిరభారవీ ! 105

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
వెలిదిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతంబైన రాధామాధవ
సంవాదం బను మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

రాధామాధవసంవాదము

ద్వితీయాశ్వాసము

క. శ్రీమత్సమస్తసద్గుణ, ధామా! రామాభిరామ! తాండవకృష్ణ
స్వామిపదాంబుజదాసా! శ్రీమగదలరామదాస! చిత్రవిలాసా! 1

గీ. అవధరింపుము జనకధరాధిపతికి, మదిని సంతోష మొదవ సన్మౌనితిలకుఁ
డైనశుకయోగి గోమొంచి తాంగుఁ దగుచు, నవలికథయెల్ల నిట్లని యానతిచ్చె. 2

చ. అమరఁగఁ గార్యసిద్ధములయందుఁ బరాకయి రాధికామనో
రమణుఁడు కొన్నినాళ్ళు మధురాపురిలో విహరించి యంత భ
ద్రముగ సముద్రమధ్యమున ద్వారకయన్ పురమున్ ఘటించి రా
జ్యమునను నాథుఁడై సకలసంపద లందుచు నొప్పె నప్పురిన్. 3

క. కులమెల్లను రక్షించెను, దలిదండ్రుల చెఱలు వాపి తాఁ బోషించెన్
భళి! యిఁకఁ దగదె "సుపుత్రక, కులదీపక" యనెడుమాట గోవిందునకున్. 4

ఉ. ఏవగవారు చేరిన సహించి తెనంతటివారి, జేయుచున్
దైవము దాత తల్లియును దండ్రియుఁ దానయి ప్రోవఁగా జగ
త్పావనమూర్తి యా తనకుఁ బావనమాతను గన్నదేవకీ
దేవినిఁ దన్నుఁగన్నవసుదేవుని నాపదఁబాపి ప్రోచుటల్. 5

మ. పదిరెండేండ్లగుప్రాయమందు నిటు గోపాలుండు భూపాలురన్
మెదలన్ మీఱఁగనీక లోఁగొనుచు రుక్మిణ్యాదులన్ గన్యలన్
బదియార్వేల వివాహమై సగుణరూపబ్రహ్మమై కన్నవి
న్నదిగా దీమహిమం బటంచు ఘను లెన్నంగాఁ జెలంగెన్ మహిన్. 6

క. ఈవగ సమస్తభాగ్యము, దైవసమై నిండియుండఁగా నైఁపెక యా
గోవిందుడుఁ రాధపయిన్, భావంబిడి కందుఁ గుందు బరవశ మొందున్. 7

క. డాయఁడు వనితామణులన్, మాయం డొకగడియమాత్రమును గను తెప్పల్
చేయడు చక్కఁగ భోజన, మీయఁడు తనమనసుమర్మ మెవ్వారలకున్. 8

సీ. పెనఁగుచో రుక్మిణి మునువలెనీదుమే, నత్త, లేదని పల్క వలసెఁ బువ్వ
కథ దెల్పుమన సత్య గాథ రాదని పల్క, నదిగాక విననని యనుసురుసురను
మరుమాట దెల్పు జాంబవతినా నీవల్ల, వింటలేదని నీరు గంటనించు
రతివేళఁ గాళింది నుతియించుచును నాథ, రాయనఁ బ్రైవాలు హా యటంచు

గీ. బలిమిఁ బఱఁతులం బైఁ బ్రక్కఁ బడెడు వేళ, నొడువుమాటల వ్యంగ్యముల్ దడబడుటలు
చదురులును సంధి నేర్పులు వెదకి చూడ, రాధ తలఁపైన మదిగుండు మాధవుండు. 9

చ. పయికొని పువ్వుఁబోండ్ల బహుభంగులఁ బ్రార్థన చేసి వేఁడినం
గయికొనఁడాయె శౌరి తనుఁ గానక రాధిక యెంత యుబ్బసం
బయిపొరలాడునో యనుచు నాత్మను జింతిలు నిట్టివారికిన్
దయయొకచోట నుండిన వితావిత యెంతవివేక ముండినన్. 10

చ. ఒకరికిఁ దెల్పరాదనుచు నూరక చింతిలుఁ గొంతసేపు కా
దొకరికిఁ దెల్ప మంచిదని యుద్ధవుతోఁ దెలుపంగఁబోవు నే
నొకరికిఁ దెల్పరాధ యిటు లొక్కరి కేటికిఁ దెల్పెనంచుఁ దాఁ
దకపికలాడునంచు మదిఁ దాలిమి వీడును వేఁడు దైవమున్. 11

వ. ఇవ్విధంబున బహువ్యథలం బొందుచు నెందును బ్రొద్దుపోక దేవకీనందనుండు తన ప్రాణసఖుండగు నుద్ధవునికై దండఁగొని మంద మంద చరణమ్ములయ పవమానకంపితాధంగ భంగనటత్కలక్వణితరణిత కలహంసకారండవ ప్రముఖ పత్త్రికులగోత్త్రి కులపత్త్ర వాతోద్ధూతాంబుజాతజాత పరాగరాగకషాయిత కషాయ కాసార రంగత్తరంగ కణోద్ధూత జలకణ పరంపరాపరితోషిత మందార మాకంద చందన పిచుమంద కుందసింధు వారతాలహింతాలతమాలమాలతీతక్కోల సాలరసాలజంబుజంబీరఖర్జూర కరవీరసహకారపున్నాగ నాగవల్లీ మల్లికాపుంజరంజితనికుంజ పుంజమంజులవివిధ కుసుమ భాసురవాసనాభిరామం బగు నొక్క కేళి కారామంబుఁ జేరి యందు నింద్రనీలసాంద్ర కుట్టిమప్రాంత ప్రవాళ స్తంభసంభూతకాంతి విభ్రాజితజాతరూప మయ కుడ్యనిబద్ధ పద్మరాగచ్ఛవిచ్ఛన్న మరకతలాపయుక్తముక్తావితానవిలాస వాసచతుష్కరాంగణ కాంత శశికాంతశిమయవేదికాతలంబునఁ గూర్చుండి కొండొకవడి యూరకుండి నలుదిక్కులుం గనుంగొని యుద్ధవుండా యరమ్మని యీమర్మం బెన్నఁడేనియు నీవు వినియుందువే యని గోవిందుండు మందహాస భాసురముఖారవిందుండై యిట్లనియె.

ఉ. ఇద్ధరకెల్ల రాజనయి యెక్కడలేని ప్రసిద్ధిఁ గాంచి నా
బుద్ధికి నీడులేదనగఁ బొల్పువహించి తలంప నేమిటన్

బుద్ధుఁడఁ గాకయుంటేఁ గద ప్రౌఢత కెల్లను వెల్లిగాఁగ నో
యుద్ధవ చిన్ననాఁటఁ దగు లొక్కటి గల్గె జగద్విరుద్ధమై 13

క. పడుచుదనంబున గొల్లల, పడుచులతో నాడు నాఁడు పైనిఁక బ్రక్కన్
బడుచున్నందుని చెల్లెలిఁ, బడుచున్ గొంటె మోహపడుచున్ వేడ్కన్. 14

గీ. చిన్ననాటనుండి ప్రేమ నొందఁబోఁడ, గూఁడలేదు? కూడి వీడలేదు?
దాని మఱతువనిన ధైర్యంబు రాదయ్య, రాధ గాదు ధృతినిరోధ గాని. 15

ఉ. తల్లికిఁ దండ్రి కన్నలకుఁ దమ్ములకున్ దెలుపంగరాని నా
యుల్లముగుట్టు గోప్యమిది యుద్ధవ నీకు వచింతు రాధ కే
వల్లభ నంచు రాధమతి యత్తయటంచుఁ బ్రసిద్ధి యుండఁగాఁ
జెల్లుఁగ మాకు నిద్దఱకుఁ జేరిక యేగతిఁ గల్గుఁ జెప్పుమా. 16

చ. గముకము తోడ నొక్కపని గట్టుగఁ జేసినదో రహస్యమై
యనరదు మున్నె కొంత గొఱయైనది కాని స్వతంత్రవాన్; వే
దమును మతంబు శాస్త్రమును దైవము లేదని లోకమెంచు; లో
కమున వివేకి లేఁడొకఁడు కాముకధర్మము లూహసేయఁగన్. 17

ఉ. ఆరునుమూఁడునుంబడియు నాచెలి యేమిటికంటి వేని నే
హీరుని వారునంబలెను వెల్లిదయన్ వలపింపలేదు శృం
గారరసప్రభావములు కన్నియ నాకుపదేశ మీయఁగా
నేరిచినాఁడ దాని విడనేర్తునె నేర్పిన వైద మెచ్చునే. 18

గీ. చక్కఁదనమెల్ల రాసిగాఁ జక్కఁ బ్రోసి, కమ్మకస్తూరి మేదించి కరఁగఁబోసి
చేసినాఁడే మొ పరమేష్ఠి చేతఁ జాసి, దాని మెచ్చఁడె చెలిని సన్న్యాసియైన. 19

గీ. భూమి రామల మోములఁ బోల్పు యనుమఁ, దామరల నెంతు రే వట్టితామరలని
చెలి సుపాదంబులకు సాటి సేయఁగూడ, దవును రాజకరస్పర్శ మందలేమి. 20

గీ. కమలగర్భంబులఁ ద్రుణంబు గాఁగఁ జూచి, పాలసుగాహాళ లూనకపోవు ననిషఁ
బోలఁ తీజంఘలతో సరిపోల్ప నగునె, జనులమఱుఁగున దాఁగడి కోవల నొందు. 21

గీ. ఆకృతికి రంభ యనిక దాఁ గొఁక రూఢి, యట్టిగంధలైన నయ్యుంచుదు వదన
తోఁదలనగఁజాలు నని నచోఁ గదమకేమి, యతిరసెంచంగఁదరమె బ్రహ్మాదులకును 22

క. ఉన్నదె సాటువ లెన్నఁగఁ, గన్నియ పెదవుఁ దండ మింకఁ గా నందంబున్
మన్ననుమిన్నను గలిగిన, యన్నాళ్లకు మఱవవచ్చునా చెలికాఁడా. 23

క. ధరఁ గవులు పక్షపాతము, గరచింద గదే మె కాని గతులకు సరులా
కరులును; గిరులును సరులా, గురుపదముల; కొఱఁగలేద గుణసామ్యంబుల్. 24

క. వచియించను రచియించను, బచరించ గణించఁ బంచబాణునితరమా
కచమేచకచకచకరుచి, కుచలికుచముకీచలికుచకుచకేతగుటన్. 25

ఆ. క్రొల బుద్ధిగొల్వ కొమ్మవా తెరలోడఁ, బండియున్న దొండపండు సరియె?
చేరెఁడేసికన్ను లారసి యినుమంత, తమ్మిరేకు లనఁగ ధర్మమగునె. 26

క. కోమలిమోమున కాహిమ, ధాముఁడు సరిగాఁడటన్నఁ దామర సమమా
తామర సమమానప్పుడు, తామరసము గాక తనయథాస్థితి నున్నన్. 27

క. ఏయెడ నఖశిఖవర్ణన, సేయంగా నొకరివశమె ; శేషుఁడు రాధన్
బాయక వేణినెపంబై, వేయేటికిఁ దెలియలేక వ్రేలుచునుండున్. 28

క. అనఘుమొ మాకనుఁగవ, యానదు మామోవిశీగ నాచనుఁగవని
క్కానడగు ల్కాతొడత. క్కానీటును మఱవవచ్చునా చెలికాఁడా. 29

సీ. అల్లుఁడా రమ్మన యలరించు నొకవేళ, హాయిలంగాఁ గై సేయు నొక్కవేళ
దుడుకుచేసినను బుగ్గలం దెల్పు నొకవేళ, మక్కువ ముద్దిచ్చు నొక్కవేళ
కన్నెలతో నాడ గద్దించు నొకవేళ, నొంటిగాఁ జదివించు నొక్కవేళ
తచ్చనమాటలఁ దర్కించు నొకవేళ, నూరక నవ్వించు నొక్కవేళ

గీ. వలచు నొకవేళ నొకవేళ వద్దఁజేరఁ, బలుకు నొకవేళ నొకవేళఁ బల్కకుండుఁ
బెనఁగు నొకవేళ నొకవేళఁ బ్రేమఁ గలియు, వలుగు నొకవేళ నొకవేళ నాదరించు 30

క. ఆనాతిమనసుమర్మము, లే నెఱుఁగుదు నాదుమర్మ మెఱుఁగును రాధా
మానవతి లోకు లెవ్వరుఁ, గానరు మామనసుమర్మకర్మము లరయన్. 31

చ. తనసునుగోటితాఁకులకుఁ దాళిన నెవ్వతె పైఁ బరాకు నీ
కని యొకకిన్కఁ దెచ్చుకొని యవ్వలిమోమయి మోడిసేయుఁ గా
దనివిదళించినన్ సరిప దాయనె నేఁడని చిన్నవోవు యిం
తనివచియింతుఁ గంచుపద నా చెలినెమ్మన మెంచ నుద్ధవా. 32

చ. నిక నునుగోళ్ల దువ్వుచును జెక్కిలి నొక్కుచు నేమిరే నొకా
నొకకథ బూతుగాఁ దెలప నూఁకొన కేను బరాకుగాఁ, బకా
పక నగి యేలరా వినవు పాపఁడ ! యింతనె యింతవింతయే
రక మనుముచ్చటల్ మఱపురానిక రాధక నెట్లువాయుదున్. 33

శా. రారా కృష్ణుఁడ, రాఁగదోయి వరదా, రావయ్య గోపాలకా,
యేరా చుంబన మీఁగదోయిఁ యధరం బీవయ్య నీయాగడం
బేరా, కోప మదేలనోయిఁ యలిగే వేమయ్య, మాటాడరా,
"రారా రమ్మ"ని పిల్చు, నెట్లు మఱతున్ రాధావధూటీమణిన్. 34

ఉ. చక్కని రూపు నోకకళ జగ్గున నిల్చినయట్ల నిల్చి తా
నిక్కము గాఁగ నన్ను గగణించుచుఁ జూచినయట్ల చూచి తాఁ
బుక్కిననక్కయట్లగ వైకొనఁగా గమకించినట్ల నల్
దిక్కులఁ గానవచ్చెడి మగిం దగులద్యాడేఁ దల్పబోయితన్. 35

క. ఆ కామిని యటు నే నిటు, "కాక కాక పిక పిక" యటన్న విధం 36
బై కవఁబాయఁగఁ జాలనె బ, రాకా సావంకఁ జూడరా చెలికాఁడా.

గీ. ఇఁక నశక్తునిరీతిని నేఁ దపింప, నొకఁడు కరుణింపనున్నాఁడె యూర్వ్యలోన 37
మనము వేరున ప్రేవల్లెదనుకఁ బోవ వలయు నీవును బైనమై నిలుపు మనిన.

క. ఇది మంచి దనుచు నుద్ధవుఁ, డెదఁ బొదలుచు మాట నుబ్బనియ్యక యంతన్
బోవలె నట రుక్మిణిమణి, యుదుటుం బడుచులయిలుంగు లోగిలిఁబడఁగన్. 38

క. మనమాటలు వినరుగదా, యని కొంకుచుఁ గృష్ణుఁ డుద్ధవా చూచితివే
యునుఁ డస్తమించు వైఖరి, మనలం గని డాఁగఁబోవు మహిమ చెలంగన్. 39

క. దిగవిడిచి లోకబాంధవ, తగవే నీవేఁగ మనకుఁ దా నిది మేలా
పగలారు జనుచుఁ బద్మిని, మొగిచినకేలనఁగఁ బద్మములు ముకుళించెన్. 40

చ. పొడుచుటయాదిగా దనుజపుంజములం దెగటార్చి యార్చి తా
వడిఁ జరమాగ దానవుని పైఁబడి నాతపనుండు గ్రుంక వెం
బడి జగమెల్లనున్ బొడువఁ బైకొనుచీఁకటిసోఁకమూఁక చే
నదరుతు పాక్రొత్తటికొడియగ్గి యనం బొడసూపెఁ దారకల్. 41

క. పొడిగొన్న కటికిచీఁకటి, కెడమాపక దీపకళిక లింద్లఁ జెలంగెన్
వడిఁ దెంట్ల నంటనీయక, పొడసూపినకినక ముకుళములనగ మిగులన్. 42

వ. అని యివ్విధంబున నవ్వనజనాభుండు గొన్నిప్రొద్దుపోకమాట లాడుచు, వెండి చవికలోనికిఁ జని యుద్ధవునిం బనిచి రుక్మిణీకేళికాగృహంబునకుం బోయి తదను గుణప్రియభాషణంబుల సంతోషంబు సేయుచుఁ దనపయివంబున నుపాయంబు గానక నెపంబు వెదకుచు మనంబున ఘనంబగు పరితాపంబునఁ బొరలుచుండె నంత 43
నక్కడ.

క. తను విదురఁబుచ్చి వేకువ, వనరుహనయనుండు చనినవార్త చిలుకచే 44
వెనుకన్ విని యారాధిక, ఘనతరశోకాబ్ధి మునిఁగి కళకళపడుచున్.

సీ. ఒకరిఁ బిల్వఁగఁబోయి యొకరి పేరునఁ బిల్చు, నమ్మ చెల్ల! యటంచు వారిఁ దలంచు
నొకటిఁ జూడఁగఁబోయి యొకటిఁ దప్పక చూచుఁ, దప్పగాయిదియంచుఁ దనుగణించు

నొకటి సేయఁగఁబోయి యొకప్రయత్నము సేయు, మంచిదానినటంచు మదిఁ దలంచు
నొకటి పల్కఁగఁబోయి యొకటి యేమేఁ బల్కు, మోసమాయెనటంచు మోము వంచు

గీ. మారు నందించునది తోఁచ శౌరియంచు, బయలు గబళించుఁ బలవించుఁ బల్కరించు
నిజము గాదంచుఁ గన్నుల నీరునించుఁ, గలకలను నుంచుఁ గలయుంచుఁ గలవరించు. 45

గీ. బయలు వెడలంగఁ జాలదు భయముచేత, నిముడుకొని యుండఁ జాలదు భ్రమముచేతఁ
గలికి యపుడోదమునఁ బడ్డకరిణికరణిఁ, దొట్రుపడి కొట్టుకాడును ద్రొక్కులాడు. 46

సీ. మధుకైటభారాతి మధురవాచారీతి, నొంటిగాఁ జింతించు నొక్కవేళ
పీతకాంబరధారి యదె వచ్చె నని చేరి, యున్నట్ల బయలాను నొక్కవేళ
పాథోధిశాయిపైఁ బదము పాడఁగఁబోయి, యూరకే కొణఁగు నొక్కవేళ
మనమునఁ బేనఁగొన్న మర్మకర్మములను, నుడువుచు వెతనొందు నొక్కవేళ

గీ. దిక్కు లేదని విధిమాలు నొక్కవేళ, మ్రొక్కి దయఁజూడుమని వేఁడు నొక్కవేళ
నో యదూద్వహ యని చీరు నొక్కవేళఁ, దా మఱి కలంగి రాధికాకోమలాంగి 47

గీ. మఱియు నొకయింత శయ్యపై మఱువు లేక, బాధపడి రాధ తడఁబడి బడలి నిల్చి
పిల్చి పోయెనతాఁ బ్రలాపింపఁ దొడఁగెఁ, గృష్ణు వటువూర్చి చక్కనఁ గేలు చేర్చి 48

క. హా కృష్ణ! హా యదూద్వహ!, హా కేశవ! హా ముకుంద! హా గోవిందా!
హా కమలనయన! హా హరి!, హా కమలాహృదయలోల! హా గోపాలా! 49

మ. నిను నాదైవముగా మదిం దలఁతు నీ నిద్ధంపు నెమ్మేను నీ
గొనబుం జెక్కులు నీ సుధాధరము నీ గోమైన నెమ్మోమునుం
గని యుప్పొంగుచు నాతపఃఫలము గాఁ గైకొందు నేఁ దయ్యరో
నను నేలా గడఁ బాయఁజాలితివి కృష్ణా! యెంతనిర్మోహివో. 50

మ. ఒకనాఁ డించుక చూడకున్న నిను నాఁ డూరెల్ల నేనే మొకం
టికి నిస్సారముగాఁగఁ గానఁబడు; నా డెందంబు నిన్ జూచినం
దుకె ముల్లోకముఁ దానె యేలుఁగతి నెందున్ సంతసంబందు; నేఁ
డకటా యేమియు లేక నీవు ననుఁ గృష్ణా! యింతగాఁ జేయుదే. 51

ఉ. అక్కట యెన్ని ముచ్చటల కాసపడుంటి మనంబులోనఁ దా
నొక్కటి యెంచ దైవ మది యొక్కటి యొంచుట సత్యమాయె; నీ
యక్కునఁ జెక్కుఁ జేర్చుకొననైతిని నా కిది మోసమాయె న
న్నెక్కము పాయకుందువని నిన్నదె నమ్మితిరా మనోహరా. 52

చ. కదియక నీవువారివలెఁ గన్నులఁ జూచినవేళఁ గొంకనే
పది యిది ప్రొద్దుపోకలవిహారము సల్పిన నింత రాదుగా
మొదలనె దూర మించవలె మోసము వచ్చెఁ గేమి నీతు హా
మది మదినుండి యేల నిను మాలిమిచేసితి జీవితేశ్వరా. 53

క. అనించి నీవు చేసిన, బాసల కే నమ్మియున్న పసిగోల నయో
దోష మున కింతిలో మది, రోసితి వింతటిదయాపరుండవొ కృష్ణా. 54

చ. అని విలపించి నీవు విడనాడిన నెవ్వరిదాననంచుఁ గా
మిని మొగమందు చేల యిడి మెల్లనె యేడ్చెను వెక్కి వెక్కి వా
ల్గనుఁగవ వెచ్చనీరు చిఱుకాలువలై అయికంటి నిక్కుచ
న్గోనలను జాఱఁగా మెయి గగుర్పొడువఁగ మది తాల్మిపీడఁగన్. 55

గీ. అంతఁ బెంపుడుచిల్క యయ్యతివఁ జేరి, యక్క యిదియేమి చేసెద వలుకదీరి
చెలులు వినిరేని యెందుకే చింతఁగుంద, వలదు కృష్ణునిపదమాన నిలుపు మనిన. 56

క. కనువిచ్చి చూచి రాధిక, తనువేఁడెదు చిలుకతోడఁ దా నిట్లనియెన్
వినవే చిలుకా కృష్ణుఁడు, తనునొల్లని వెనుక నాదుతను వేమిటికే. 57

క. ఇల్లేటికి మగఁ డేటికిఁ, దల్లేటికిఁ దండ్రి యేల ధన మేటికి నా
యుల్లునిరూపము కన్నులఁ, జల్లనఁగాఁ జూడఁగనివఁ జాలదె చిలుకా. 58

చ. కల్లరి గాఁడు లో నెనరు గల్గినవాఁ డదిగాక వాని మే
నల్లుడు రూపవంతుడు మహాగుణశాలియటంచు నమ్మి నా
తల్లిని దండ్రినిన్ మగని దమ్ముల నన్నల రోసి తన్ను నే
నుల్లములోన దేవు దనియున్నది కీరమ నీ వెఱుంగవే. 59

ఉ. వీథులలోన తేవగవు వెన్నెల చల్లఁగఁగాయఁ బూర్ణచం
ద్రోదయమైనరీతిఁ గళలూనినవాని మొగం బె గాదిగ
న్నాదిగుతెల్లఁ దీఱఁ గని నాదిగదా తగుభాగ్య మౌర నా
మీఁదను స్వామి కింతదయ మేలంభళా యనుకొందుఁ గీరమా. 60

గీ. చందురునిజూచి సంతోష మందులీల, జూచి పొంగుదు వారి నధి చూడలేక
యమ్మలక్కలుఁ మిన్నక యాడుకొందు, రేల కోఱ్ఱియై నిందుల నేమిగంటి. 61

చ. చలమున మచ్చు చల్లిన నిజాలకుమున్ దయవాఁడటంచు నే
వలచితిఁ గేతకీకుసుమవాసనకై భ్రమనొంది తేనె లో

వలఁ గలదంచు నాసఁగొని పైఁబడఁ బుష్పవడి రెండుకన్నులం
దొలసిన లేవలేక పడితుమ్మెదతో సరిగ్గైతిఁ గీరమా. 62

చ. మది మదినుండలేక బలిమాలిన నామది నాడికొందునో,
కొదవలు గాఁగ నాడుకొను గుంపుల నందునొ, యింత కోర్చు నా
బ్రదుకున కందునో, వెతలఁ బాల్పడజేసిన బ్రహ్మనందునో,
యది యిది యేల నావలపు లాఁడిఁబెట్టిన కోరి నందునో. 63

ఉ. ఎన్నిటికంచు నేవగతు నిప్పుడు నాతలవ్రాఁత యేమి గా
నున్నదొ యింతయంతుపడ నోర్చినదానికి నింతచందఁగా
నున్నదొ కానిపోనితగు లానిననామది కేమిసేతుఁ గా
నున్నదికాగపోవ దని యుండునె యుండదు నమ్మనం బిఁకన్. 64

మ. అనకోరాదని కాకి రోఁచిలుక! నా కాకోరి యూరెల్ల నో
యనుకాలంబున నేఫలంబొసఁగి యస్వ్యాకీనతం జెంది నేఁ
దనుఁ బ్రార్థించినకొద్దిఁ దాబిగియ వంతం జింత నంతంత యిం
తనఁగారానివిరాళిపాలుపడి లోనైయుంటి నన్నింటికిన్. 65

క. నేఁడైన వానియాసల, వోఁడిమి విడనాడి నేను పోలివెదవన్నన్
వాఁడి చెడినాఁడు మారుం, డాగ నితని కేల పువ్వుటమ్ములు విండ్లున్. 66

చ. అనుచు ననంగునింగుతిచి యంగనలన్ మము నొంపఁ గాని పెం
పనుగొఁ అగావు నీరొదలం భస్మము గా మగవారిఁ జేరనుం
జెనకఁగలావె లావుగలచిల్కగుఱ్ఱాని బిరానఁ జేరి సి
గ్గున బ్రతుకందలంపు మదిగో యిఁక నెన్నడు బంటుపంతముల్. 67

క. దమయంతి రామునింతిని, బ్రమయించినరీతి పట్టి భ్రాంతిని నన్నుం
దమి మించక మరులించక, కమిలించక పువ్వుటమ్ముఁ గుదిలించ కదన్. 68

గీ. అని యనంగుఁడ నీవు నిన్ననఁగ నేమి, నేమిరీతిని నెలపోఁచె నింగి నిందు
నిందుఁ బగఁజాడు మని మళ్ళి తీవుగాక, కాఁక నను యుంచలేవని కిలికి యనియు.

సీ. పశ్చిమాచలము పైబడిఁ మళ్ళి బ్రతుకుదే, బలిఁజాపు నింద్రజాలంబు గాక
యిలఁ జకోరములు వెన్నెలఁ గోలిల నెగడుదే, వగఁజాపు కరలాఘవంబు గాక
దినదిన మొకవింతతీరు గాఁ దోఁచెదే, వెదమాపు బహురూపవిద్య గాక
రాహువు మ్రింగఁ గోఱలు సోఁకి వెడలుదే, వెదవెదఁజాపు గారడము గాక

గీ. సల్లసైయున్న జగమెల్లఁ దల్లఁజేసి, భ్రమలముంచుచె కమకట్టుబలిమిగాక
కాక దేపాటి సఖరీతి ఘనుడవైతి, నేఁడు గాదొకొ నీసారి నీరజాక్షి. 70

ఉ. ఆననవింటివాని మది నల్లనిగా నెలకొన్న జాడు; లో
కానఁ గుమారుఁడంచు జనకర్తైనది నాగద; మేనమామగం
డానజనించినాఁడని విచంబడెఁ జంద్రిని మించినాడు ద్రో
హానస నింకనైనను మృగాంకమృగాంకునిఁ జేరు మారకా. 71

క. కాదేని నీదు చిన్నల, వేదన సామీఁద జాలి విను ప్రాణములన్
లేదనిపించును పంతము, లేదా యుల్లునికిఁ జోడు నే చెప్పు వదినా. 72

వ. అని యారాధామహాతిలకంబు తలపెంపుడు చిలుకం జేరంగా బిలిచి.

చ. ననవిలుకాఁడు పోయి; నెల నాకలదాయు; యుదేలపీరిని
ధను బడెఁజాల; జాణవుగదా చిలుకా, యొకగాధ చెయుగా
యున "విను పన్నగాంగి తెలియంగ నవంగ నవంగ బోక్కరా"
జన విని యంతఁ గేలు చెవు లల్లన మూయును నీశ్వరా యనున్.

క. ఇవ్వగల రాధికామణి, నెవ్వగలం బొగులఁజాలక చెప్పఁగ బలికెన్
జవ్వని మీగోపాలుని, నవ్వేదు నెఁ జోడి నెత్తు జన్నంజపుగా. 67

గీ. అలుసెలలాయెఁ గృష్ణుఁ డందరికి యువ్యగం, నటియు నాకున్న నిలిచిన జాలుఁగాని
భ్రమసి నెదకొదుగాక నీపతినుసంబు, కదలకున్నది నీచెంతఁ గంటినేను. 76

వ. అనివిని నవ్వి యవ్విలాసినీతిలకం బిట్లనియె.

చ. వలచిన వారు వేరొ; పరివారలలో నగుబాటు గాఁగ నా
వలెఁ జరియించితే; యొకరివంతుల కెట్టికి బోవ. దాత నా
తలనిటు వ్రాయఁగావలెను; దైవము దూఱఁగ నాయమానె; నేఁ
తలిమి యేమినోము చెటునోచితినో యిటగంటి నిమ్మెయిన్. 78

ఉ. కంటికి నిద్రరాదు చిలుకా! కలకాలము చేగఁజాల నీ
వంటియుసుంగుఁ గద్ది తగవా మగవారలఁ బాపియుంచ నే
నొంటిగ నుండి నిన్నుసుసనోప ; నరయో యిటు లేల జాగు ; నీ
వెంటనె జంటచేసికొనవే ; పదవే వనమాలిపాలికిన్. 79

క. నీపుం గలిగిన యొక్కలు, నాకమరక పోయెఁగాక ; నా కట్టినచోఁ
దైకగసి యుండిరారము, తికాంతునిబొమ్మ మీఁద నిలువవె చిలుకా! 80

క. పొమ్మనవలె ; నన్నిరమ్మనఁ, బొమ్మనవలె ; నీవు పోయి పురుషోత్తముతో
రమ్మనవలె ; దేహమునీ, సొమ్మనవలె ; విడువవలదు సమ్మానవలయున్. 81

మ. తను భోగింతుఁ, దను వ్వరింతు ననుచింతం గాదు పో యింక నా
పని నాకేటికి ; సిగ్గులేద తొలుతన్ బ్రాయిండి యిల్లాలిఁ గా
పునుగాఁ జేసి తుదిన్ ద్యజించి తిరగే పుణ్యాత్ములం జూచిరం
తనె చాలున్ ఫల ; మీశ్వరేచ్ఛ యెటులైనం గాని యామీఁదటన్.

మ. తనపేరుం దనపల్కులుం దనవగల్ తా నారయిడం జేయుము
న్ననయు న్నెమ్మది నాఁటియున్న దీక మానంజాలఁ జింతాభరం
బున డెందంబున శోకకుటన్ విరసమున్ బుట్టించి పోఁ గాని ర
మ్మనవే యొల్లనివాని కేల యితరవ్యాపారచాతుర్యముల్. 83

ఉ. ఇంగితమెల్లనుం దెలియ నెంతయు జాణవు నీవు ; నీవచ
స్సంగతి యేరికిం గలదె ; సన్నుతిగా దిది శౌరి సేను ను
ప్పొంగుచుఁ గూడినప్పటికిఁ బొల్పుగఁ దోఁచును నిన్ను మెచ్చఁగా
బంగరుచిల్క ; నిన్నిపుడు పల్కఁగ నేర్తు నె పేదపల్కులన్. 84

గీ. అనుచుఁ దన చేతివ్రాలఁ బద్యములు రెండు, వడిగ లిఖియించి యొక్కలనడుచు సుని చి
చిల్క ! నే నేమి దెల్ప నీచిత్తమిఁకను, దనదు భాగ్యము పోయి రమ్మనుచు నంప. 85

క. గగనమున కెగసి మధురా, నగరముఁ గని యచటఁ గమలనాభుఁడు లేమిన్
దగఁ దెలిసి ద్వారకాపురి, డిగి యచ్చటినగరు సొచ్చి డెందం బలరన్. 86

క. తమకమున భోజకన్యయుఁ, గమలాక్షుఁడుఁ బడుకటింటఁ గవగొని యుండన్
సమయము గాదని యచ్చట, నమరినచిలుకలను గూడి యాడుచు నుండెన్. 87

వ. అంత. 88

మ. తరుణుం డంతఁ బెజక్కడంపుఁబనినిద్రాజాలువాకిం బొ
మ్మలు నల్వంకల నూడిగంపునడగుమ్మల్ గాఁ బనుల్ సేయఁగాఁ
గులుకుంబచ్చలకోళ్ల మంచముపయిన్ గోపాలుఁ డారుక్మిణీ
లలనారత్నముతోడఁ గూడి పొలయల్కన్ మార్మొగం బాసెడన్.

మ. చిలుకం జూచి బిరాన లేచి నగుచున్ జేసాచి రా రమ్ము ము
ద్దులగారాబుచిటారిచిల్క యన నెంతో వేగఁ బాదాంబుజం
బులపై వ్రాలఁగ గేలిపైఁ దిగిచి యింపుల్ గుల్క ముద్దిచ్చి యొ
క్కలఁ జక్కంబడదువ్వుచు న్నిజదృఢాంకంబందు లాలించుచున్. 90

క. నందయశోదలు పగవా, రందంబున నున్నవారె ? నన్ దలఁచెదరే
యందలిమునవారందఱు ?, గొందలు నన్నిపుడు దూఱుకొందుర కినుకన్ ? 91

ఆ. చిన్ననాఁటనుండి నిన్నుఁ బ్రాణాలుగాఁ, జెంచుకొన్న రాధ యించుకంత
తడవు నీడఁజాల దాఁటపోసి నమ్ముటఁ, జింతనేయ నేఁటి చిత కలదు. 92

క. అని వనజాయతలోచనుఁ, డన విని యింకెంతగాని యానందముతో
నెన రింత లేక యుండెనఁ, జన నగుచే యనుచు మదిని సంభ్రమ మొప్పన్. 93

ఉ. ఓనుత నాభిగామ పురుషోత్తమ దేవరవారు పూర్గ్గనిం
పోసన పట్టభద్ర బిరుదాంక మహోన్నతు ధరత్పద
వ్యాసలసత్కృతవసుధాధిపకన్యక లూడిగంబు లా
సాసలఁ జేయనుంటఁ గనినంతను వింత మతేమి కల్గెడిన్ 94

ఉ. అన్నియు నుద్ధరించెదనటంచు వచించినదాని కేమిపో
యె న్నెల కొక్కసారి కొంగ నించుక చూపినఁ జాలు నేల యీ
యున్నక లంచుఁ గొందలు నిజేచ్ఛల దూఱుటదక్క నెవ్వయున్
నిన్నొకపాటివాఁడని గణించెదరే యదువంశభూషణా. 95

వ. అని పలికిన. 96

క. ఇమ్మాటలు మఱి మఱి విన, ముమ్మరమై తనదు చెవికి ములుకులు గాఁగా
ముమ్మడి పలుమఱి కోపము నెమ్మదిలోఁ బొడమ రుక్మిణీమణి యంతన్. 97

ఉ. జాతివకోప్పుతో నెదికి జాతిపపాపటబొట్టుతో దిగం
జాతిపపైటతో నొఱగ జాతిపనీవికతో నొకింతగా
జాతినసొమ్ముతో నెదుట జాతిపకస్తురిబొట్టుతో ముడిం
జాతిపపూలతో నొదలు జగ్గుమనన్ వడి లేచి దిగ్గునన్. 98

గీ. లేచి తనబోంట్లమీదను లేనికోప, మంచి గుప్పించి పిలిచి గద్దించుకొనుచు
సైగ గాఁ బోవ దన కది సైగ గాఁగ, శౌరి యుసియుసివగవుతో నూరకుండె. 99

గీ. చిలుకకడ జాది నీకేల చిన్నబోవ ?, నెంత లేదిది ; నీకు బనేమి ; యొకరి
ప్రకృతి గావని మాన్పంగ నొకరివశమె ?, చెలియ యేమని నవ్వాల దెలుపు మనిన. 100

చ. చెలియకు కేమియున్నది విశేషములయ్యెడ నెన్న మాటికిన్
దెలుపగ వేసటయ్యె జెలిపెనతి జూచిన గృష్ణ కృష్ణ ; యా
పాలతుక యేమిభాగ్యములు పొందెడినో తెలియంగరాదు ; వే
ద్కులగనిరియునీదునవు ఖంబున దెల్పగరాదు తద్వ్యథల్. 101

మ. ఘనయోగీంద్రునిగీతి నేమివినివక ; కంసారిఁ దా నేమిగ
నన్ను ; నెమ్మనమున నేమినోఁకినను ; కృష్ణా ! దేవకీనందనా !
యనిపల్కన్ ; జెలిప్రేమ నేమనుదు నావా ! హా హా మోహా ; నె
మ్మన మారౌర ; వికార మందఁదిరా మందారపుష్పాకృతిన్ . 102

క. ఆపదఁ దీ చేతఁ బెరిఁగిన, పాపంబున నాదుపక్ష ప్రత్యక్షము గా
నోపదయిన నీసేవలు, ప్రాపించుటఁ గొంతకొంత పాటింపఁదగున్. 103

చ. ఘనకుచపాళి పాళి నినుఁ గస్తురిచేఁ గొనగోట వ్రాసి యి
య్యనువున నెన్నఁ డుంచు నకటా యనుచున్ దలపోసి పోసి పె
చ్చునిక నునీరు పైపయిని జాఱఁగ గుంబుల నాని చేతుల
క్కున విదళించి యెంతఘనమాయెను జీవమటంచుఁ జింతిలున్. 104

క. ఇక్కమ్మలోన నేమో, గ్రక్కునఁ దా వ్రాసి యొసఁగెఁ గైకొను మనుచున్
జెక్కుల నుంచినపత్రిక, ముక్కున నెడలించి శౌరిముంగల నిడియున్. 105

క. పురుషోత్తముఁ డాపత్రిక, నిరుకేల నహించి మొదల నీయ వటంచున్
మురియుచు గన్నులనొత్తుచుఁ, దఱచుగ దలయూచి చదివె దానిట్లనుచున్. 106

చ. సకలగుణాభిరాముఁ డగు శౌరికి రాధ నమస్కరించి మి
న్నక యొకవిన్నపంబు ; నిను నమ్మినవన్నియనున్ ఫలించె న
త్తకు మగఁ డల్లుడంచును వితావిత తేఁకఁ కెర వట్టియా
డిక లివి యేల నాకు నెగడెన్ నడి మాన్పుము మేలు నీకగున్. 107

వ. అని చదువుకొని తద్భావంబులు పలుదెఱంగులం బరికించి వాత్సల్యంబును ముగ్ధ
తనమును ప్రౌఢతనమును వ్యంగ్యంబుగఁ దోఁప వింతయుఁ జింతయు దొంతరగా
నంతరంగంబునం గదురఁ గొంతవడి యూరకుండి యవ్వలం గనుంగొని యందు. 108

క. ...... నిను మఱి మఱవను
... ... నను నెనరు మఱచి కినియకు నాపై
... ... కనికర ముంచర
... ... యని తలఁచినపుడె యెసఁపెద ననరా. 109

(ఇది గుప్తచతుష్పాదకందము.)

వ. అని చదువుకొని యది గణబద్ధం బయ్యును బద్యంబు గానివిధం బేమి యని యూ
హించి యస్మన్నామంబు ముందువెనుకల రచియించి పరిత్యాగలోభంబున మన్న

మంబులు (నాయక నామంబునఁ దలంచుకొన నుంచుకొనిరయెని తానె పొసఁగించి
యవియే నాలుగు విధంబుల నిట్లనుచుఁ జదివె. 110

క. కృష్ణా నిను మది మఱవను, కృష్ణా నను నెనరు మఱచి కినియకు నాపైఁ
గృష్ణా కనికర ముంచగ, కృష్ణా యని తలఁచినపుడె యొనసెద ననరా. 111

క. కృష్ణా కనికర ముంచగ, కృష్ణా యని తలఁచినపుడె యొనసెద ననరా
కృష్ణా నిను మది మఱవను, కృష్ణా నను నెనరుమఱచి కినియకు నాపై. 112

క. నిను మది మఱవను కృష్ణా, నను నెనరుమఱచి కినియకు నాపైఁ గృష్ణా
కనికర ముంచగ కృష్ణా, యని తలఁచినపుడె యొనసెద ననరా కృష్ణా. 113

క. కనికర ముంచగ కృష్ణా, యని తలఁచినపుడె యొనసెద ననరా కృష్ణా
నిను మది మఱవను కృష్ణా, నను నెనరుమఱచి కినియకు నాపైఁ గృష్ణా. 114

క. అని రచనఁ బొగడి కృష్ణుఁడు, మనమున సంతోష మంది మక్కువఁ బలుకన్
గనుఁగొని గ్రక్కునఁ జనుమిఁక, యనువుగ నే జెప్పె వత్తునని తెల్పవలెన్. 115

గీ. మొదలఁ బదివేల కేరముల్ వేచియున్న, నేను నేఁ డింక నేమన్న నిక్కమగునె
రాధతోఁ దెల్పు మొకమాట "రమణి జెప్పె
నీదుపదమాన వచ్చెద నిజ" మటంచు. 116

క. అని మాటలు వ్రాయొసఁగిన, వినయంబునఁ గొని శుకంబు వినువీథి వడిన్
జనుదెంచెను బ్రేపల్లెకు, మునుపటితనపక్షపాతమును గనుపింపన్. 117

గీ. వచ్చు చిలుకఁ జూచి వనిత దిగ్గున లేచి, బార చాచి తిగిచి గారవించి
పోయినట్టి పనులు కాయె పండో యన్నఁ, బండు పండు జెప్పు పండు గనిన. 118

క. ఇంత మొగ మంత చేసుక, యెంతెంతవరాని నిస్తులానందముతోఁ
గొంతవడి యూరకుండె త, నంతనె రాచిలుకఁ జూచి యంగన పల్కెన్. 119

ఉ. కంటివె కన్నులార నవకంతునిరూపము ; వీనులారఁగా
వింటివె వానిమాట ; లొక వెంబడినైనను నన్ దలంచునా ;
యంటివె కృష్ణ కృష్ణ యని ; హా శుకమా ! పొసఁగంటి నీవు మా
వంటియదృష్టహీనులకు వానిగనుంగొను భాగ్య మబ్బునే ? 120

క. ఉన్నాఁడా గోపాలుఁడు ?, విన్నాఁడా నీదుమాట ? వేడుక వచ్చే
నన్నాఁడా నీతోడను ?, మన్నాఁడా యెడ్డనైన మక్కువతోడన్ ? 121

ఉ. ఏమనె నేమిపల్కె నిను నేమనిపంపెను నన్ను దూరెనో
రామనెనో పరాకిడెనో రాజులయేలిక కృష్ణమూర్తి నా !

స్వామి ముకుందుఁ డచ్యుతుఁడు వారిజనాభుఁడు శేషశాయి న
న్నేమనె ; నేమి చెప్పుమనె ; నేమని పంపెను ; నిన్ను నేమనెన్. 122

క. అదియుండె నేను వ్రాసిన, పదపద్యములెల్లఁ జదివి భావముఁ గనెనా
బదు లేమి పంపెఁ దన్మని, పొదలుచు నాలేఖఁ గొనుచుఁ బొలఁతుక నగుచున్. 123

క. పత్త్రికల వ్రాయుజాణవు, బత్త్రికలను వ్రాయు టేమిప్రౌఢి యటంచున్
బత్త్రికఁ జనుగవపై నిడి, పత్త్రార్థము సొమ్ముఁ దిమ్మ పత్త్రిక యనుచున్. 124

ఆ. చిలుకతోడఁ గొంతసేపు మాటాడుచు, మొదలుగొనిన పోటు మొదలుగాఁ గ
నాల్గుచరణములును నాలుగువిధములై, తనయపద్య మిట్టులనుచుఁ జదివె. 125

క. తలఁచినఁ గలసెద రాధా, తల పదము రుశిరములను దలఁకకు రాధా
నెల వీకఁ దలఁపకు రాధా, కలచిలుకలపలుకులను గలఁగకు రాధా! 126

వ. అని చదువుకొని తచ్చాతుర్యంబునకు మెచ్చుచు నీపాటికటాక్షంబున్న దే యశోదా
గర్భరత్నాకరరాకాసుధాకరుఁడ కని తన పెంపుడు చిలుకను ప్రియంబు దొలఁక
దువ్వుచు నీవల్ల నుల్లం బీపాటిచల్లఁదనంబున నుల్లసిల్లె. శుకకులరత్నాకరరాకా
సుధాకరా! ద్వారకాపురం బేకరణి నుండె నందలి వింత లేచందంబున నుండె నందు
గోవిందుం డేయందంబునఁ గొలువై యుండె నంతయుఁ దెలియఁ బలుకవలయు
ననిన రాధికావధూతిలకంబునకు ముద్దుచిలుక యిట్లనియె. 127

సీ. అష్టదిక్పరిచుంబితాభ్రంకషవిచిత్ర, గోపురం బలద్వారకాపురంబు
మహిపదాంభోజాతమణిమయమహనీయ, నూపురం బలద్వారకాపురంబు
సకలవైభవభోగసరణిపరాజిత, గోపురం బలద్వారకాపురంబు
కమలాంబకుని గన్నకమలాలయకు నుండఁ, గాఁపురం బలద్వారకాపురంబు

గీ. నీలపద్మమహాపద్మనిరుపమాన, విజయకరశంఖవరకుందవినుతమకర
కచ్ఛపముకుందశోభితఘనలసదల, కాపురం బగు నలద్వారకాపురంబు. 128

చ. పురవరసౌధవాటముల బోటులపాటలఁ జంద్రకాంతముల్
గరఁగి ప్రవాహముల్ దివిముఖంబున రా వినువాఁక యంచుఁ ద
త్తరమున వేకువన్ సురవితానము తానము సేయఁ గ్రుంకుచో
" హరిరో హరీ " యటంచుఁ బరిహాసము సేయుదు రవ్విలాసినుల్.

చ అల రెడివీటివజ్రమయహర్మ్యరుచుల్ దివిఁ గప్పఁ బల్కుతో
య్యలిఁ గనుఁగొంటి నంచు నవు డాసరవాహనపుత్త్రివేశ్యకున్

జెలఁగఁగ వేలుపుందపసి చేయు నమస్కృతి మాటిమాటి ; క
క్కలికియు నేను గానమును, గాంచుఁడు విన్నను నేగి పొమ్మనున్.

చ. పుడమిజనంబు లీయుమనిఁ బూర్వగిరిం దగి పశ్చిమాద్రిపైఁ
బడునని యాడుకొందు రది పట్టరు ద్వారకలోనివార లె
క్కుడినుతిమంచుఁ ; దూఱుపుటగడ్తను దోఁచుచుఁ గోట యెక్కి యా
పడమటగడ్త వ్రాలు నొకబాలుని గాఁగనుఁగొందు రయ్యెడన్. 131

గీ. మేటినాకం బెఱుంగును గోటపొడ వ, గడ్తఁగలలోఁతు నాగలోకం బెఱుంగు
దీనిలోఁ దారతమ్యంబు దెలియరాదు, దానఁ బ్రథమ తృతీయ భేదములు తక్క. 132

సీ. ఆచారవంతులో నచటిభూదేవతల్, వావిదప్పినబ్రహ్మ వార్త నగుదు
రపజయం బెఱుఁగని యచటిరాచకొమాళ్లు, రణమున వెనుకయా రాము నగుదు
రందఱఁ బోషించు నచటికోమటులాగి, భిక్షుడు రోయు కుబేరు నగుదు
రధికధాన్యసమృద్ధి నచటిశూద్రులు తిన, హాలము వ్యర్థమటంచు బలుని నగుదు
రచటితేరులు మేరువు లైన నవ్వు, నచటిగజములు శక్రునిగజము నవ్వ
నచటిహయములు పవమాను లైన నవ్వు, నచటిభటకోటి నిప్పు లైన నవ్వు. 133

చ. ఘలుఘలుఘల్లుఘల్లుఘలుఘల్లనుఘంటల నొప్పు కాలిపా
గోలనులు మందపున్నదలకుల్కులు హుంకరణంబు లారచూ
పులవిడఁబాటు లారజపుఁబూనిక లానికటన్ మహోద్ధతుల్
దలఁపఁగ గంధసింధురములా యనఁ బొల్తురు వారకామినుల్. 134

క. వడి గలిగి మృదుపదంబుల, నడనడిచే మిగిలి యా నవన్ సాదుల కె
క్కుడునగఁ జొప్పడుఁ దగునడ, గడు నలవగోఁ దురగవితతి గరిత లనంగన్. 135

ఉ. అంగన నీవు పువ్వులఁ గలా పెపె ; యా మగవారు లేరు ; లే
కం గడిదేరినావె వలు లో ; వెలదుం గొను పోవిగేన ; బం
తిం గనుండ దాఁచి ; తది తేరకుఁ జూపుదురా విటుండ ; కొ
న్నంగడి మారు చేరము లె ; యంచు వచింతురు పుష్పలావికల్. 136

గీ. అట్టిపట్టనమెల్ల నేకాధిపత్య, ముగ ధరింపుచున్నాఁడు నీమగఁడు నేఁడు
మెట్టిపట్టపుదేవి గానోపు దీవు, నమ్మి నేరితిఁ బ్రోతువో యలుపు లేక. 137

ఉ. నీరలు వారు మేడల ననేకము దూఁచితి నాఁడు మేద లా
మేడలలోన నొక్కముగమేడ ధవత్ప్రతికొల్వు మేడ యా

మేడకుఁ దూర్పుప్రక్క నొకమేడ చెలంగఁగ శౌరితోడ నీ
మేడకు నెవ్వ రాధ్యు లన మీపువుఁబో డనిపల్కె నవ్వుచున్. 138

గీ. మగువ మగరాలచవికె నీమగఁడు నేను, నీప్రసంగము లాడ నానీడ పాఱ
నచట నొకచిల్క ననుఁ జూచినట్టులుండె, నవల నెవరన నెవరులే రనిరి శౌరి. 139

చ. ఇటు ననుఁ బంపినన్ మొదట నే నటు వోయిన త్రోవఁ దప్పి చీఁ
కటి నడిమిద్దెటిండఁబడి కాంతమణుల్ బయలంచు భ్రాంతిచే
నట నెగఁబ్రాఁకి తాకి తడవాడుచు గూడుల వెంట దూరి యు
ప్పటిపహరిముంగలం బడి కృపన్ గడవెళ్లితి త్రోవచూపఁగన్. 140

మ. ఒకకేల్గోపురమందు వింత గనుఁగొ న్నూహించి యాపైన నిం
చుక కాలూనిన గిఱ్ఱునం దిరుగ నచ్చోఁ బోవరాదంచు బు
ద్ధికిఁ దోఁచెన్ మఱియొక్కవింత విను మాతీరంబునం దొక్క బొ
మ్మ కరం బెత్తి నిజాలకున్ బడఁతిగా మల్లాడుచు న్నవ్వితిన్. 141

ఉ. గోలతనంపు,జిల్కయని కోమలి నవ్వకు ; నీవు ముందుగా
తేలవుగాక తప్ప దొక పెద్దహజారముఁగన్న వీఁడు గో
పాలుఁడు వీఁడు కృష్ణుఁ డనుభ్రాంతిని జిత్తరుబొమ్మలెల్ల నా
పోలిక నున్నఁ బైఁబడక పోదువె ; తాళుము ; రేపె చూచెదన్. 142

క. సైచు మని పలుక రాధిక, యోచిలుకా యింత యేల యుడికించెదవే
నీచిత్తము నాభాగ్యం, బాచతురుం డెపుడు వచ్చు నని యడుగు నెడన్. 143

గీ. కొంద ఱాభీరపూర్ణ రాకేందుముఖులు, నగుచు నేమక్క విన్నవె నావు నీవు
మాటలేమన మఱి యేటిమాటలనుచు, నొకటిపైఁబెట్టు నిదెమాట కొకటియుండ. 144

వ. అనిన నవ్వలివృత్తాంతంబు చెప్పుమనుటయు. 145

ఉ. సింధుగభీర ! శీతకరశేఖరజూటనటద్వియన్నది
బంధురశీకరప్రకరపావనసత్కవితాధురంధరా !
సింధురగామినీనఖరచిహ్నవిభూషణభూషితోజ్జ్వల
త్కంధర ! నీతినూతనయుగంధర ! బర్హిణబంధుకంధరా ! 146

క. ఖరనఖరశిఖరముఖరిత, వరరవవీణాప్రవీణ ! వాణీరమణీ
శ్వరనారదహరపారద, శరకీర్తివిహార ! కృష్ణసచివకుమారా ! 147

మాలిని. సులభజనవశనోజా ! సూర్యసంకాశతేజా !
ఫలితహరసుభ్రాజా ! బంగరుమందారభూజా !
కలితసుకవిభోజా ! కాంతిసత్క్రాంతిరాజా !
లలితగుణసమాజా ! లక్ష్మమాంబాతనూజా ! 148

గద్య. ఇది శ్రీ మద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
జలిసిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతంబైన రాధామాధవ
సంవాదం బను మహాప్రబంధంబునందుఁ

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

రాధామాధవసంవాదము

తృతీయాశ్వాసము

క. శ్రీకరవరవైభవని, త్యా! కమలానాథమృదుపదాంబుజభృత్యా!
శ్రీయాకారవిజితనాస, త్యా! కృష్ణాపత్యా! రామదాసామాత్యా!

గీ. అవధరింపుము జనకధరాధిపతికి, మతిని సంతోష మొదవ సన్మానితులగుc
దైవశుకయోగి రోమాంచితాంగుc డగుచు, నవలికథయెల్ల నిట్లని యానతిచ్చె. 2

ఉ. అప్పుడు కృష్ణదేవుcడు దయాంబుధి గావునc గావు మన్నచో
గుప్పున నాగజేంద్రుకడకుం జను దెంచినరీతి వచ్చెc దా
నెప్పటిగొల్లపల్లెకుc గవీంద్రులు గాయకులుc సఖుల్ భటుల్
తప్పక వెంట రా రథము దారుకుc డింగిత మెంచి తోలcగన్. 3

గీ. మునుపు తానున్నరీతులు మొదటికథలు, నక్కడక్కడ సఖులతో నాడుకొనుచుc
గనుచు నట గొల్ల లెవ్వరో యనుచు బ్రమయ, నడచి కృష్ణుండు నందునినగరు చేరి. 4

క. బడలితిరి మీర; లిప్పుడు. విడిదిండ్లకుc బొండు; మిమ్ము వెనుకc బిలిచెదన్;
దడసితిరి భోజనానికిc దడయక నేదలను దేరcదగు మీరు వడిన్. 5

చ. అని పలుకుల్ వినంబడినయంతc బడంతులc జేనదల్చుచుం
గనుబొమ నిక్క నంబరముc గన్గొనుచుం జెవి వ్రాల్చి కొంతసే
పున కిది శౌరిపల్కు బడి పో వినcగ్గదె యంచుc దత్తరం
బున దమకంబుc దాల్మిభయము న్మదము న్మదిలోc బెనంగcగన్.

క. బిరబిరను సెజ్జమీcదికి, నరిగి గవాక్షములc జూచి హరియే యనుచుం
బరికింప రాధికామణి, మఱియేమియుc దోప కపుడు మ్రాన్పడియుండెన్. 7

వ. అంత. 8

సీ. వచ్చెనా నాతండ్రి వాసుదేవుం డని, నందుండు వచ్చె నానందమునను
నాచిన్నపాపని జూచితినా యని, సొంపున జేర యశోద ప్రేమ

మనసే స్తకాదు చేరినటంచు గోపాలు, గుమిగూడి మూగిరి గొల్లలెల్ల
నే దైవ దయచే గనె యంచు గోపిక, ల్ప్రాయిగిండ్లనుండి చూచిరి కడంగి

గీ. చెలగి కృష్ణుండు నప్పటి మొలఁదిగించి, తల్లిదండ్రులపాదపద్మముల కెరఁగ 9
వారు దీవించి కౌగిట గారవించి, రపుడు వారలభాగ్య మేమనినుతింప.

ఉ. నందకుమారు దంత జలునవ్వు మొగంబున దేటకన్నులన్
బొందుగ బాలుపురాలసిగ బొంకమునన్ దల పగ్గలించు మై
గందపుబూతచే నలుపు గన్పడ కొక్కవిలాసమూర్తి విం 10
తందము మించినట్లు కనవయ్యె సెగాదిగ జూచువారికిన్.

మ. అవటం జల్లగ దల్లిదండ్రులమనం బానందముం జెంద బ
ల్కుచు గోపాలుర బుజ్జగించి వలందిక్కుల్ జూచి తన్ జేరగో
రుచునున్నట్టి బాలికామణులకోర్కుల్ బూవులన్ ప్రీతి జో 11
న్పుచు వార్వారల నిండ్ల కంపి చని కృష్ణుం డాఃగ్గోనికన్.

గీ. చని యనుంగులతోడ భోజనము చేసి, తల్లిదండ్రులతో గొంతతడవు దాను 12
పెండ్లియాడినముచ్చటల్ ప్రేమనుడివి, వారియనుమతి నిద్రింపవలయు ననుచు

ఉ. ఇంపుగుటిల్ల నొక్కపడుకిల్లు గనుంగొని యందు రాధయం
దంపుటొంటగు వీనులవినంబనె దా విననట్లు చేరి నున్
గెంపులచెక్కుచెంపులనిగేల్కొనుటంగరుపాద తెక్కని 13
ద్దంపుమొఱుంగుజాయజముదాళికరంబున దల్పు మీటినన్.

గీ. అమ్మ నేజెల్ల యదియెవ్వ రనగ రాధ, యిటకు బోవను మిం దెవ్వ డేల వచ్చె
నేను నీయల్లుడనటంచు నెనరుదోప, బాదములమీద వ్రాలె గోపాలమూర్తి. 14

క. లేవయ్య దొడ్డవాడవు, నీ వని తా నవలి కేగి నిన్నే మనుచుం 15
దీవింప ; నిందు మును పే, గోవిందుడు నిత్తె పెండ్లికొడుకన విందున్.

గీ. పాన్పుమీదను గూర్చుండ పలికె వయ్య, మీరలును మహారాజు లైనారుగనుక
నే నమస్కృతి నేసెద నిదిగొ యనుచు, మ్రొక్కె తా బాన్పుదిగువ నింపునవసించి. 16

క. వెఱగుపడి యూరకుండెదు, పారిచూచి రాధ పలికె నానాటివలెను
మురిపము గలదో లేదో, యనయుదమని వచ్చినావ ? యరయుము రాధన్. 17

ఉ. పోరక రేమియున్ బలుకకుండెద నంచు దిటాననున్న కృం
గారగుణావతంస ! నిను గన్గొని మున్నక యూరకుండ దీ
నో ; రొక పెండ్లికైనను ననుం బిలిపించితె ? చూడ నెవ్వరున్ 18
లేరని కాదు ; నీదయకు నే దగుదానను గాన వేడితిన్.

క. గోపాలక మాటాడక, కోపంబున నుండ నెంచుకొంటివి మొదలన్
నా ప్రజ్ఞ నడవబోదని, కోపము నేనే శమించుకొంటిం బిదపన్. 19

ఉ. వేడుకకత్తె నంచు రతివింతల నిన్ భ్రమియింపజాలునో
మోడి వహింతునో భువనమోహిని నేనని కాక యేల పెం
డ్లాడితి వంచు బాధ్యతను నాడదునో యిఁకయేమి యుండునో
గూడనిదాననై చనవు గోరద నెవ్వతె నంచు దూరెదన్. 20

ఉ. మానుమ మెంచిరైన నొక మంచితనానకునైన నీవు పు
ణ్యానకు మాటలాడెదవు ; నాతరమా నిను బల్మి జేసి నే
స్థానకుఁ బిల్వ ; నీఘనత చాలదె రాధకుఁ ; గాక కాఁక చే
నే నొకటాడనేటి ; కది నీకు ససభ్యతఁ దోఁప నేటికిన్. 21

ఉ. దోసము కృష్ణ కృష్ణ నిను దూఱిన ; నానొసలందు ధాత మున్
వ్రాసిన వ్రాఁత కాదనుచు వ్రాయఁగ నీవశమౌనె ; నీవు నే
పేసట లేక యేరికని వేడుక చేసెదు పైని పైని నా
సాసల మాకు మేమె పయినాడుదు నిన్నన నేరమున్నదే 22

చ. ఎదనెదఁ జూడుమంటివో ; పయిఁబయి నెమ్మది నిల్పుమంటివో ;
గడెగడెఁ గోరుమంటివో, దగిలబడుమంటివో, వేఁగుమంటివో,
బడలుమటంటివో ; యరుచిపాల్పడుమంటివో ; సిగ్గు సిగ్గు లే
కడలుమటంటివో ; పొరలుమంటివో ; మూర్ఛమునుంగుమంటివో. 23

ఉ. ఒక్కతె భ్రాంతిచేఁ బొరల నొక్కఁడు మాన్పఁగఁ బూఁటకాఁపె ? నే
నెక్కడిదాన నీవు మును పెక్కడివాఁడవు నాకు నీకు నే
మక్కరయున్నదైన నొక రాడెడిపల్కులు నేను బల్కెదన్
గ్రుక్కక ; యాయెఁ బోయె నవి కొన్నిదినాల ఋణానుబంధముల్. 24

మ. మన మానాఁడు మహావినోదములఁ బ్రేమ లీల్మిఁ భోగించుట
ల్వినుమీ నాఁటికి నిద్ద ఱొక్క రొకరిన్ వేసారుటల్ వింతలై
కనుపించెన్ రచియింపనేర్చి కవు లక్కల్పింప లోకానకున్
వినరా ; నింతియుచాలు ; మీఁదికథ లీవీనుల్ వినన్ లే విఁకన్. 25

ఉ. అందుకునైన మాలి యొకయత్నము చేయకయుంటి నేని నా
యందుఁ బదాఱువేల కొకయంశము రాదు భవత్కటాక్షు ; మీ
యందున భోజకన్యకయు సత్యయుఁ దృప్తి వహించినం గదా
యుండదలమీఁద రాధ యిఁక నేటికిఁ జాలదె జీవనానికిన్. 26

మ. తుది నెట్లెర్యెదనో యిఁకేటికి వికర్ణా రేపు నీరుక్మిణీ
సుదతీరత్నము నీవు వాదుఁగొనఁ బొంచుల్ చేరి నే నల్కఁదీ
ర్చెదనో యెవ్వ రెఱుంగువారు మతి నీచిన్నారిపూఁబోండ్ల నే
ర్చెదవంగాఁ గయి సేసి పెద్దతనమై యుండంగ నేఁ గందునో. 27

మ. సతినా పొస్తులవన్నె కాఁడని గణించన్ లేక యీగొల్లగు
బ్బెతలకు బోఁగతి నేఁటిదాఁక ; నది మాపెక జూడు చేసేత ; నా
గతి నీపట్టపురాంద్రకై యొకతె వల్కన్ గారణం బున్నదే ?
యతిమాత్రం ; బెవ రేమి సేయ నిఁక మధ్యస్థుండవై యిన్నిటన్. 28

సీ. పాలు వెన్నలకుఁ బైఁబడెడునాఁటికే కదా, యాదరించు యశోదమీఁది ప్రేమ
వేడుకతోడ ముద్దాడునాఁటికే కదా, మిక్కిలి నందునిమీఁది ప్రేమ
వ్రేపల్లె దూడల మేపునాఁటికే కదాఁ, మేలమా గొల్లలమీఁది ప్రేమ,
అబ్బినయుడల మల్లాడునాఁటికే కదా, మిక్కిలి మాబోంట్లమీఁది ప్రేమ

గీ. తండ్రి వసుదేవుఁ డయ్యెను దల్లి యిపుడు, దేవకీదేవి యయ్యెను దేవరకును,
సఖులు నృపపుత్రులైరి రాబోంట్లు సకియలైరి, చాలదే నేఁడు క్రొత్తసంసారమయ్యె. 29

మ. విమలాత్మా ! యొకచిన్నపంబు వినుమా వ్రేపల్లెలో నున్నపా
పమునన్ మానితో నన్ను ; నేను మెలఁగెపాపాన వ్రేపల్లెపై
మమతల్ మానిలో, యింతిమాత్రము వచింపన్ లేవె ; పుణ్యంబు నీ
కమరున్ గారణకార్యముల్ దలిసి యోగ్యాయోగ్యము ల్చూచెదన్.

ఉ. యేమిటికంటివేని విను మిక్కిడివారలు నాఁటినుండి నీ
పేము త్యజించి నాకొఱకె యీడకు రావని యాదుకొందు రా
సామి యెఱుంగు నీమనసు జన్మముదాల్చుటయాదిగాఁగ నా
నాముఖబాధలం బడితి నల్గురికిం బగవైతి నీవగన్. 31

చ. నిలువని ప్రేమదోసమున నెంజిలి నీకు వచింప ; నేరికిన్
దెలుపుదు నిందుకోసమె యతిత్వర రమ్మని కమ్మఁ బంపుటల్
బాలుపుగ నేఁటితో మనసులోఁ గలత్రొక్కుడు లెల్లఁ దీఱె ని
ర్మల మిఁక మీఁద నేమయిన మంచిది యంచిది సమ్మతించితిన్. 32

మ. ఇల నీమోహపుటాంద్రము నీవు పదివేలేండ్లున్ మహారాజవై
కలిమి న్బల్మిని జల్లనై బ్రతుకు డింక న్నన్ను నాపేరునుం
దలంపబోకు ; తలంప నేమిపని ? యాదైవంబు నీతోడనే
కలపెక ; బాసలు నీకు మేలొసఁగు బోకంజాతపత్రేక్షణా. 33

శా. దైవం బెంతకు దెచ్చె? నీ వలపు లేదా నాఁటికి? నేఁటికిన్
ద్రోవల్ పుట్టెనె? నాఁటి దీగుణమె కాదో; నాఁటి విమ్మేనులే
కావో? లేక యిదేమి; యీ నడత; లీకైలాట; లీమోసముల్;
నీ వాకృష్ణుఁడ నేను రాధ నెకదా నీ రేజపత్త్రేక్షణా! 34

ఉ. ఇన్నిదినంబులే బ్రతుకనెంచుట యేమిటి కంటినేని యీ
కన్నులదేమొ నిన్నుఁ దమకాంక్షలు దీఱఁగఁ జూడఁగోర; నే
నున్నది దేవుఁడుం దెలియకుండునె; దేవుఁడటందు నీకు లే
కున్నను మాఁకు బామరిక మున్నగి యున్నదినాలలోఁ బలెన్. 35

ఉ. వంచన మాని గుట్టు మగవానికి నాఁడుది మించి యియ్యగా
దంచు వచింతు; రౌనది యదార్థము; ముంగల నిన్ను నొక్క టా
సించినదానఁ గాన నది చెప్పకతీఱదు; నేను బద్ధపా
క్లెంచెఁగ రాధ దయ్యముసుమీ యిది యేమని చిత్తగించవో. 36

సీ. ఒంటిగాఁ బవళింప నూరక నాగుండె, యదరంగ నెగనైచినట్లు తోఁచు
వడిలేచి తెగువతో నడవనూహించుచో, నదుముచుఁ బైఁబడినట్లు తోఁచు
కాదని యటులేవ గమకింప వడఁకుచు, నదియేమొ వదియించినట్లు తోఁచు
గోరంతయుబుసు గాఁ గూర్చుండఁదలఁచుచో, నట్టె సివంబాడినట్లు తోఁచు
గీ. వెఱ్ఱిపట్టినఁ గొంతవివేక ముండు, జలధిలోఁ బడ్డ నొకతెప్ప గలిగియుండు
నింతగా దిక్కు దెసలేని యిట్టి వెతలు, నాతలనె పెట్టవలెనె యాధాతకైన. 37

మ. అడిగేవారొ; మనంబుచల్లఁగను మాటాడేటివారో; ప్రియం
పడ నూరార్చెడివారొ; మిక్కిలిదయన్ భాషించుచున్ బుద్ధిఁ దె
ల్పెడివారో; ధృతిలేక యేడ్చుచు మొఱల్ పెట్టంగఁ గన్నీళ్ళు చేఁ
దుడిచేవారొ; యొకింత రేఁబగలు నాతో వేఁగువారో కదున్. 38

చ. నలువురునవ్వఁగా నడవినక్కశివంబయి పొర్లి యంతలోఁ
మెలఁకువ వన్ననే నుపశమించుక క్రుళ్ళుచు లోన మించిన
దలివిని దిచ్చుకొంచు నొకదిట్టతనాన దినాలు ద్రోసి యిం
తలరితి నిన్నుఁ జూచితి దురాసలు రోసితి మేలుచేసితిన్. 39

ఉ. ఓర్పున భాగ్యమింతెయని యూరక నీపలు కెంతుఁగాక యా
నేర్పు లిఁకేమి యుల్లసవు నీవని నేనపు డెత్తి పెంచి యీ
డేర్పను, నేఁడు తాము రమియించి మగించను, తమ్ముఁజూచి ని
ట్టూర్పులతో నిటుల్ కరఁగియుండఁగ నేనదియేల యింకిటన్. 40

శా. నామీఁదఁ దయ యుంచుమయ్య యనుచుఁ మానంబుతో రాధికా
భామామరత్నము చెక్కు జేలనిడి గోపాలుం గనుంగొంచు వీ
ణామాధుర్యకలస్వనంబు నోలుకం దానేడ్పెఁ గన్నీటనుఁ
గోముంజన్నులు దొప్పఁదోఁగి కడకన్ లో వెక్కుచున్ గ్రుక్కుచున్.

క. కాంతాళంబున రాధా, కాంతామణి రోదనంబు గా[illegible]
కాంతుఁడు గుణవంతుఁడు నర, కాంతుఁడఁ దప్పు దలఁకఁ దీర్తునని వడి లేవన్. 42

క. ముకురవు లదరఁగ గోపము, [illegible]మున కొకవింత దోఁప గ్రుక్కుచు రాధా
ముకురాస్య రాదు రాకని, మకరాంకునితండ్రి కనియె మతిమతి కినుకన్. 43

క. ఎనిమిదిరసములఁ గాంతల, [illegible] ప్రేమ బెండ్లియాడి యిఁక నొకకాదు పై
పెనుపొందు బోస్యగసమున, నను మచ్చిక సేయ వచ్చివాఁడవె కృష్ణా.

క. నాతో డిది నీ కేటికి ; నాతో డిఁక బలుకరాదు ; నాతోడిసఖుల్
నీతికి జాతికి వెలిగా, జాతురు నీతోడి చెలిమిఁ జేసిన నన్నున్. 46

క. కడనుండి యాదవలసిన, యడియాసలమాట లెల్ల సాదుము నాపై
నిడవలసిన నేరం బిదె, గడిదేరితి నాఁటిరాధ గాదిఁక మెలఁగన్. 46

వ. అని సవతులపయిం బొడము [illegible] నవం బెరుఁగుకినుక చేత నొకటిసేయం జేతఁ గాని వితంబున లేనికలంకలు వనంబునం దోలఁ దొందరపడి యెందునుం ద్రోవగానని కొండలపాటున వెనుకముందఱతోఁచక యున్నయుం జేసి తటస్థుని విధంబున నున్న సన్నిశావప్రియభావి వియోగానల్పకందర్ప హేతిఘాతంబుల నిలువునం గృశించి కలితకంకణయైన [illegible]చు నప్పటప్పటికిఁ దలఁ ద్రిప్పచుఁ దప్పక తనుఁజూచు నప్పడంతిఁ గటాక్షించి యించుక విచారించి యిది యేతునియుం దలంపక తెగించియున్నది యెందు నపరమ్మికలం బడువారిమనంబు లొడంబడికలం గాని [illegible]ర వని వినయాదరసంభావణంబుల షోడశసహస్రరాజకన్యకామనోహరుం డిట్లనియె. 47

చ. పడఁతిరో [illegible]ఁడు నీకుఁ గలపాటివిచారము మాకు లేదె ; నీ
యడుగుల వ్రాలి కొంత ప్రియమైనఁ దుద న్వివరింతు నన్నచో
దొడిబడ నావఁ బెట్టితివి ద్రోహము చేసినవాఁడ గాను నా
చిడిముడియెల్ల విన్నపము చేసెదఁ దాలిమి మాఁకొనన్వలెన్.

మ. మును బాల్యంబున నీవు ప్రోవనితతిన్ మోదంబుతో నున్నచో
నను నానావిధగండముల్ బొడవుచున్నన్ నీకటాక్షంబుచే

తనె కాదా కడవెళ్లఁగ నెనది రాధా నాఁడు గాలెంతయుం
చును బండ్లంచును గాలియంచుఁ దగులంచున్ మాయలం చందుచే.

క. వెనుకన్ దెలిసెను కంసుని, ప పని యది తెలియలేక బలి [illegible] బిలంవన్
జనవలసె మథురకవ్వల, వినదుందువె మామ యచట విడిచడిన కథల్.

గీ. తల్లిదండ్రు లయ్యెఁ దార గాఁడుండిరి, చెరలఁ దగిలి పెకలఁ దెరువు లేక
ననుఁదలంచు దేవకిని వసుదేవుని, నరయవలదె దోషమా లతాంగి

ఉ. కట్టిడిసేఁతలు స్వైతలుఁ గంసునితోడ నె దీఱెనంచు నే
గుట్టువహించి రాజ్యమునకున్ బరు వానక వానితండ్రికిం
బట్టముఁగట్టి యాకదురుపాటవునంతకు నిల్చి యంను
వ్నట్టుల నిన్నుఁ జూడవలెనంచుఁ దలంచుక పైనమానెడన్. 52

మ. సకియా ! కంసునిఁ జంపినామని జరాసంధుండు రోసాన నూ
రక మామీదఁ జలంబుతో దిగి యహోరాత్రంబులన్ గోటఁ జు
ట్టుక పోరాడు బలంబుతో మగలి పోటుంబంట్లతో డుల్లు నా
ఖకళాటానకుఁగాదె యీనడుమ నేఁ బార్వారి డాఁగుండితిన్. 53

క. ఈడకు వచ్చినఁ గాద. యాడకునుంబోక మనము హాయిగ నెచటన్
కూడానుండుదుమో యని, వేడుకను సముద్రు నడిగి వీను సేర్పెనోయిన్.

గీ. వనధినడుమను ద్వారక యనగ నొక్క, పురముఁ గల్పించి యందు గాపురము గాఁగ
నచటివారల రప్పించి యిచటికేను, పైనమైయుంటి నింతలోపలనె వినుము. 55

శా. వాండ్లు నీవాండ్లు నునున్ బడంతి యనుచున్ వాత్రవ్వఁగా వించు దా
విండ్లమ్ముల్ శిశుపాలుఁ డందుకొని కీవిం పైకొనం దోడవి
ల్కాండ్ల న్వాని జయించి రుక్మిణి నటుల్ వంశాభిమానంబుకై
పెండ్లాడన్వలసెం బయోజముఖి దప్పేనిన్ శమింపందగున్. 56

చ. ఇవతల నొక్క రాజు తనయింటను రత్నము గాయించుచు నా
యవుదల నిందమోపఁ బరిహారముగా నొకజాడ వెంబడిన్
దవుల వనాంతరంబునను న న్నని మెచ్చి పురాణబుద్ధిపుం
గవుఁ డగు రాముఁ డాను తనకన్యను రత్నము నిచ్చె బల్మి చేన్, 57

క. అపు డారత్నముఁ దొలుతటి నృపునకు నిచ్చినఁ గుమారి నిచ్చె నతండున్
జపలాక్షి నిందపోకిన, యాపకీర్తికి వారిఁ బెండ్లియాడఁగవలసెన్. 58

గీ. గడచువారల నొక్కొక్క కారణాన, నటు ప్రతిష్ఠనుఁగాఁ బెండ్లియాడవలసె
నొకటి సేయంగఁబోయిన నొకటివచ్చె, నెదుటివారు వివేకులై యెఱుఁగవలయు.

మ. చెరలోనం బడువారు లేరొ? దయచేసి వారలు న్లేరొ? కా
తరలందు న్వడిపెంచఁబోయిన నదే తప్పే? పదార్వేలురా
గైగవ ల్లా మెడఁ గట్టుకోవలెనె యాదీనత్వముం జూడ లే
మఱుమాటాడఁ దగింతుఁ; నేమనివచింపన్ లేక పెండ్లాడితిన్. 60

క. ఈలాగున నొక్కొక్కటేఁ, జాలంబవలె దగుల్కొనఁగఁ జేసెను దైవం
బేలా యెుడ లెఱుఁగనిరి శ, మేలోకమునందుఁ గలదె యిది నిజమానే.

మ. ఇదిగో చేసినపాప మీఫలంబులం దేమాత్రముం దప్పవం
బిది నే లేల ధవత్వదంబులు దలంపన్ యోగ్యుఁడం గాను సం
పదతో డన్ బలగంబుతోఁ బ్రతిభతో భాగ్యంబుతో నున్న నీ
మది కింపౌనని నీప్రతిష్ఠయని కొమ్మా నమ్మితి న్నెమ్మదిన్. 62

ఉ. ఏనటు గాక వారలపయిన్ దయగల్గినవాఁడనైన నో
మానిని! నిన్ను నింత బలిమాలంగు నే సహాయంబుఁ జూచి యే
మేనియుఁ బల్కఁగాని దయ నింతటిమోహము నీకుఁగల్గినన్
మానక నాదువెంబడిని మచ్చిక రమ్మనకే యుక్తులేటికిన్.

ఉ. అన్నియు నిందు నాకుఁగలయట్లు పదాఱువపాలు మేలు నీ
కున్నదె? నీకుఁదాఁ దెలియదో? యవివేకపుఁజేఁత నూరకే
యున్నది గాన విస్ఫులంకనొందెద? లోకమువారెఱుంగరే
కన్నులఁ గల్కి నీవు దయగల్గుట నే దయ గల్గియుండుటల్. 64

క. అదియేల యాఁడుదానికిఁ, గొదవ లిడన్ రాదు గానఁ గొదువగు నేనే
యదయుఁడ మహాపరాధిని; మదవతి యిఁకనైన విడి మానఁగరాదే. 65

మ. అనిపల్క న్వినలేక రాధిక సరోజాక్షు న్నిరీక్షించి క్రే
మ్మినిట్టూర్పు లడంచి గద్గదిక నేమో నాడఁగాఁబోయి యే
లని తానె తలయూఁచి యోయి, విను కృష్ణా! జాణవం చందు రే
మును గల్పించుచు నేఁ డెఱింగితిమి సొంపుల్ గుల్కునీపల్కులన్

క. వివిధముల నీమోహావు. దెవులకథ కథలంగాఁగఁ దెలిపెద వౌఁగా
నేవినవలె నను ప్రజ్ఞకొ, నీవేడుకొ కాక యేమినేరుపు చెపుమా. 67

క. నిన్నెవ్వ రడిగి రీకథ, లిన్నియు ; నిన్నెవరు కొడుక లిటు లాడిరి, మా
కున్నవి దయ లని యెవ రను, కున్నా ; రీటక్కు లేల ; పోయి మహాత్మా. 68

చ. వెదవిలుకాని చేఁ దనువు వేసరియున్నది ; యింగ మీఁద నీ
యదుకులమాట లేటికి నూరక యాడెదు వెఱ్ఱివంచు ; ము న్
బిడుగునఁబడ్డవారి కొఱకేఁగొని చా [illegible] కావికల్
విడు విడు చాలు నెంతయవివేకము నేఁ డిటులయ్యె వేడుకల్. 69

గీ. మమ్ము హాస్యంబులాడక మాన వేని, నాడవలసినయటులెల్ల నాడు మీవు
నేను విని తాళలే నని మౌనమునను, జెవుల సంగుళులను జొన్పి శిరము వంప. 70

చ. ఇది కదియుంగ వేళ యని కృష్ణుఁడు పానుపు డిగ్గి రాధికా
మదవతిచెంతఁ జేరి మనుమై పులకించి చెమర్ప నొక్కకే
లుదుటునఁ దీసి కన్నుఁగవ నొత్తుక గా [illegible] వి కోపమున్న నం
చిది చలమేల నొక్క చెవిచే విను నా దొక విన్నపం బనన్. 71

క. ఒక చెవి మూసుక విన్నప, మొక చెవి విను మనినమాట యుల్లములోనన్
ముకురాస్య వాదులాడక, మొక మోరఁగఁ జేసి కొంత మోడి వహించెన్. 72

ఉ. ఇప్పటి కింతె చాలునని యేమియు నన్ బెనఁగాడకో కయా
కప్పురగందితో ననియెఁ గంజదళాక్షుఁడు కోపగించి యో
యొప్పులకుప్ప నీ విటుల నుందువె యుండిన నుండు మోమటుల్
ద్రిప్పఁగ నేమిచేసితిని దిన్నఁగఁ గన్నులు విచ్చి చూడవే. 73

క. నీమనసు రాకయుండిన, మోమైనం జూపరాద మోసంబటవే
మామిళ్ళ కాఙ్క్షలైతే, కామిని గుబ్బల్ల కాఙ్క్ష గలదే యెందున్. 74

ఉ. కోమలి లోకమందు నొకకొన్నిదినాలకుఁగాదె కామినుల్
కాముకులందు నిల్పుదురు కాంక్షలు పిన్నటనాఁటనుండియున్
గోముననెత్తిపెంచితివి కోరిక లుంచితి వాదరించి నీ
వేము యెఱుంగఁజేసి తిపు డివ్వఁడ నంతనిరాకరింపఁగన్. 75

చ. ఎఱుఁగనివాని నన్నుఁ జెలి మేటికిఁ జేసితి వాసఁగొల్పి నీ
సరసము నీవిలాసమును చాల మనంబున నాఁటెను నిన్నెఁకన్
మఱవఁగఁజాల నేల యితిమాలఁగఁ జేసెద వేమి పోయెను ని
న్నరగడ సేపు కూడిన కృతార్థుఁడ నాదుఁగదే తలోదరీ. 76

తృతీయాశ్వాసము

మ. కలగో నైనను నీవె దైవమని నేఁ గన్గొందు నాడెందమున్
దలిరున్ స్వప్నపు దైవయత్నముల నెంతే నేరముల్ చేసినన్
జాలిం గాంచుర ; బుద్ధిగా నడువుమంచుం దిద్దుకోరాదటే ; 77
చెలి ! నీచిత్తము నాదు భాగ్యమిఁక నా జీవంబు రక్షింపవే.

చ. కనికర ముండదో, సెనరుగ నిదానవు గావో ; భేద మీ
తనువులతోడ రాదగ నిదానవు గావో ; పదంతి యింతలో
మనలను జూడలేక నడుమం గ్రహవారు గుబారుచేసి గొ 78
ట్టున నిను వంటిదాని నెగఁబోసిరి నాతలపొప్పకుండఁగన్.

చ. చిలుకలకొల్కి నీసొబగు చిన్నెల నీనును చేటపల్కులన్
వెలసె మనంబు కొంత, రతికేళికలన్ జవి చూపి తేనియన్
బలుకుల తేమి నాతనువు పావనమా ; నటమీఁది మాటకున్ 79
ములుచను గాను నీమననుమ్మును ద్వేటఁ దీర్చద నోతలోదరీ.

క. అహమికను నన్ను దూలిన, తహతహచే నవుడు నీవు దయలేననుచున్ 80
బహువిధముల నెడురాడితి, నహహా నాయంత వెతల నందవె నీవున్.

ఉ. కంతునిగంతు లెంచి కమగంటికిఁ బుట్టెడు నీరునించి యం
తంతనుఁ దల్లడించి ధృతి యుల్లలనాడఁగ నిర్వగించి యా
ద్యంతములన్ దలంచి చెలులాడుకొనన్ దలవాంచి వాంఛచే 81
సంతవిరాళిఁ బొందితివొ యింతకృశించితివో తలోదరీ !

చ. చెలి నినుఁబాసి యే నిదురఁ జెందమి చెప్ప తెలుంగుఁ గాక చేఁ
దలఁగుట మేలుంగు రుచిదప్పుట జిహ్వ యెలుంగ నొంటి నే
నిలుచుట నీ వెఱుంగుదువు నిన్నును నీమదిలోనిచింతయున్ 82
దలఁచిన గుండెలోదిగులు దైవ మెఱుంగును ప్రాణనాయకా.

చ. వలపురిమాటలున్ వినక నాతలిదండ్రుల నమ్మఁబోక పె
ద్దలు తెలుపంగ నూఁకొనక దైవమునుం గొలువంగలేక నీ
చెలిమియె భుక్తిముక్తి యని చేరితి నింతటిదానవౌట నేఁ 83
దలియక మోసపోతిఁ బరదేశినిఁ జేసితి వంగనామణీ.

క. ఈవగను వగకు వగకొను, భావనతో నూఱుపద్యములఁ జెలి నీకై
యీవలఁ బొనరచియించితి ; నీవే గతి ; లోకమెల్ల నినుఁ గొనియాడున్

ఉ. జిత్తులకత్తె లిచ్చకము చేయుచుఁ బైపయి నాసఁగొల్ప నే
నత్తఱి నన్నియు న్మఱచి యంతకుఁ జొచ్చితి ; బొంకనేల ; నా
దత్తిక నీవు నేవగను దండనఁజేసినఁ జేయఁజెల్లు ; నీ
చిత్తము నాదుభాగ్య మిఁకఁ జెప్పెడిదేమి కురంగలోచనా. 85

ఉ. ద్రోహినటంచు నేఁడుగద తోఁచెను ; ముందటి చిన్ననాఁటి సా
మోహముఁజూచియైన నను ముందుగఁ గైకొనరాదె. కోప మే
లే హరిణాక్షి ! నావడత లేగతినుండిన నుండెఁగాక ; యీ
దేహము నీయధీన ; మిదియొంచియుఁ గౌఁగిటఁ జేర్పరాదఁటే. 86

సీ. ననచూపక ఫలించు పనసభూజముభఁగి, సుదతిరో ! మును మేలు చూపినావు
పూచినంతనె కాచి పొల్చుమావిడిమాడ్కి, నెలఁతరో ! మది దయ నిలిపినావు
పూచి పిమ్మట రాలిపోవుపాటలిశీలఁ, దరుణిరో ! కల్ల ప్రేమ దాఁచినావు
పూచి కాచి ఫలించు భూకల్పకమురీతి, మగువరో ! యిఁక నైన మనుపఁగలవు
గీ. నీకు నీయంతఁదోఁపని నెనరు ప్రేమ, బలుకవగలను నడతలఁ దెలుపవశమె
నిన్నువంటిది నను వంటినెవరు వానిఁ, జలము సేయుట యిది పూర్వఫలము గాదె.

క. కలికీ ! పలుకవె ; చిలుకల, కొలికీ ! దయఁ జూడరాదె ; కోపం బేలె ?
యలికీరంబుల కిదిగో, యళికను నాడెంద మెందు కలయించెదవే.

గీ. అన విడు నీదుపదములపైన వ్రాలి, వేడుకొనియెద దయపుట్ట విన్నవించి
పడతి కాదేని హృదయతాపంబు దీఱ, నాన విడువుము నీయధరామృతంబు.

గీ. రమణి దాసరితప్పు దండమునఁ బోవు
నందు రందుకు నోఁచనైతి నిందువదన !
యింక దయ నేలుదో భాగ్య మింతో యనుచుఁ
దొలుతఁ దను దోడితెచ్చినచిలుకఁ జూచి

చ. కదకదయుండెదేమె చిలుకా ! మును నమ్మిక లీవొసంగఁగాఁ
దొడిఁబడి నమ్మి వచ్చితిని దోచినరీతిని విన్నవించితిన్
గడపట నేమిలేక ననుఁ గంతునిచేతికి నప్పగించె మీ
పడఁతుక, యౌను గా దనుచుఁ బల్కదు ; నీవును నూరకుండెదే ?

క. చిలుకలకొలికికిఁ గలికికి, నలుకఁట పలుకదఁట చలములఁట నీపైన
గులుకువగఁ గులుకుకపురపుఁ బలుకలొలుక వలపుఁ జిలుకఁ దలుకవె చిలుకా !

గీ. మఱఁదు గుజిగాఁగ నేసాదుమాల యొకటి
చెవులఁ జొరదూరు చిలుక యీ చెలికి నేఁడు
నూఁదతిప్పంగ దారంబు నూ వదు
భామ యిటులున్న మగవాఁడెఁ గమనీయు. 93

వ. అనిన రాధికాతిలకంబు తన పెంపుడుచిలుకం జేరఁ గని యిట్లనియె. 94

క. నే నెవ్వతెఁ దను మనుపను, దా నెవ్వడు నన్ను వేఁడఁ దనకు న్నాకున్
బూనిక నేసంబంధము, పైనము నీ వదుగ నేరవా యని గదుమన్.

వ. చిలుక యిట్లనియె.

క. నీ వనఁగా నతఁ డనఁగా, నే వినగా జాల; నెల్లనీతులం గీతుల్
నీ వెలుఁగు దాత డెలుఁగు, బోబో యనఁ గృష్ణు డలుక మొగమునఁ దోలఁకన్.

గీ. ఇంత పనిలేని పనికి నే నేల పెనగ, ననుచు మెడజాఁచుసిగఁ గేల నదుముకొనుచుఁ
దగటుముప్పటి [illegible]టుగ ఘటించి లేచి తిలయూఁచి రాధను జూచి పలికె.

ఉ. తీరని మోహతాపమున దీనత చే బతిమాలిచూచి నే
సారెకి నింక నీ చెలిమి చాలును నీ చెలి నీవ ముద్దు; నే
నూరకెఁ బోయెదం గరుణ యుంచవె యుంచుమీ యూఱడింపగా
నేరక పోతి నంచుఁ జెలి నీ చెలి తెంచెద నింక మీఁదటన్.

చ. సొలయక యున్న దేశములు చూచితి నెందఱతోడ నేస్తముల్
సలిపితి నెంతముచ్చటకుఁ జాలితి; నెవ్వియు నిల్వవాయె నీ
నిలుకడమాట నీ నెనరు నీరసికత్వముఁ జాల నమ్మితిన్
జెలి! కలనైన నన్ను మఱచేవు సుమీ యొకనాఁడు చెప్పినన్. 100

చ. కలుకుమిటారి నీవు నెలకొన్న పురంబును నీగృహంబు నీ
చెలులును నీవు నీ సొలపుఁజెన్నులు నీ వగలున్ మనంబునన్
నెలకొన గుండె ఝల్లుమను నేఁటికిఁ దీఱని పైనమాయె ముం
గల నినుఁ జూడనౌనె! యపుడే గా పరదేసుల కేడవేడుకల్

ఉ. ఒక్కొక్కనాఁటి నీ వదల లొల్లమునం దలపోసి యే
చిక్కులకైన నోర్చి దరిఁ జేరుదుఁ గా యని చాల నమ్మితిన్
మక్కువలేనిచోట బతిమాలిన నాముది కందుఁ; గాక యీ
తక్కువ నేస్తమైన మతిదప్పిన వేసట గాదె యేరికిన్.

చ. పకపకనవ్వుచుం జెలఁగి పైకొనుచున్ రతులం బెనంగి పా
యక మనమున్న చంద మిసుమంతయు నే మఱవంగఁజాల ; నెం
దుకుఁ బలుమాట ; లీతనువుతో నెఱనమ్మిన నామనంబుతో
నిఁక నొకకాంతతోఁ జెలిమియేమన సేయఁగలాఁడ మానినీ ! 103

చ. పలుమరు నీకుఁ గాఁబడినపాటులు నీమన సే యెఱుంగు ; నీ
చలమును నీతృణీకృతియు జవ్వని నామనసే యెఱుంగు ; న
వ్వల నను వంటి మేలుంగలవాని గడించుకొనంగలేవు ; నా
వలనను దూఱు లేదు ; సెలవా యిఁక నీమకు ముద్దుగోమలీ

మ. పరుపై వచ్చితిఁగాని నేరములు నాపైనుంచి కోపించు టే
నెఱుఁగ న్నామది చల్లఁజేసితివి యీ యిల్లేల ? యీవూరేల ? యె
వ్వరు నాకేల ? ఋణానుబంధములు గావా యన్నియు న్నేఁటితో
సరిగాఁబోలును బోయివచ్చెదఁ గటాక్షం బుంచుమీ రాధికా.

మ. అని పల్కన్ విని కల్కి యెంతపలుకయ్యా యింతగా నేరకొం
డిన లోచేతువె రాజకన్యకల ; నెంతేఁ జాలుఁ దెల్పెల్లఁ బా
లనుచు న్నెమ్మెడిగొల్లవారికడ ; నాహా నేము నీచేతులన్
గనినా ; మన్నియు నీకటాక్షమున నే కాదా ప్రవర్తించుటల్.

మ. నను నేఁ డెవ్వతెనంచుఁ జూచెదవు కృష్ణా నిన్నుఁ బోకుండ బ
ల్మిని బ్రార్థించెదనంచు నెంచితివొ యకాలే యంతకుం జాలవే
యనుఁగుంబోటులయిండ్ల కేఁగదవొ భాగ్యంబాయెఁ బోపొమ్ము ప్రే
మను నేఁ జూచెద నిన్ను నన్నుఁ దెగడే మాయూరిపూఁబోఁడులన్.

చ. తెగువల నమ్మలక్కలు పతివ్రతలై నను దూఱువారు ; నే
నోగి వినుదాన ; నీవు కడనుండెడివాఁడవె ; నీవు వారునుం
దగవున మెచ్చ సేయుదును ; దప్పినఁ జూచెద ; నింటికెల్లనుం
బాగడికఁ దెత్తుగాదె ; యెటుపోయెదు నిన్విడ నన్నిభంగులన్. 108

చ. అనుచు బిరాన లేచి వనజాక్షునిదుప్పటికొంగుఁ బట్టి గొ
బ్బున నెటుపారిపోయెదవు పోదువుగా కవి శయ్యమీఁదికిన్
జెనఁగుచుఁ దీయ నొయ్యనఁ దమిన్ బిగికౌఁగిటిలోఁ గదించి రా
ధను సరఁగించె శౌరి తనుతాపము దీఱఁగఁ గోప మాఱగన్. 10

చ. చలమును గోప మీరసము జవ్వని కేడకు డాఁగిపోయెనో
తెలియదు కొంతసేపు తనదేహము తా నెఱుఁగంగలేక పై

పులకల నప్పటప్పటికిఁ బొంగుచు నిక్కువలంట సోలుచున్
బలుకక యూరకుండె నలమాధవుకౌఁగిట రాధ వేడుకన్. 110

క. చెలువయఁట రాధ ; కృష్ణుఁడు, చెలువుండఁట ; చిన్ననాఁటి చెలిమఁట ; యొకటై
కలసినవారఁట ; వారల, మెలకువలకుఁ దంకె మట్టుమీరలు గలనే. 111

మ. కొమరుం బ్రాయపుఁజిన్నిచన్నుఁగవముక్కున్ నొక్కి కోరాడి కం
ఠమునం గేలు గదించి యిక్కువలు గోటన్ మీటి నెమ్మేన లేఁ
జెమటల్ గ్రాలఁగఁ గౌఁగిలించి బడలించెన్ జొక్కి తా నెంతయున్
దమి రాధా మధురాధరాధరసుధాధారల్ చవిం గ్రోలుచున్. 112

ఉ. చిక్కితి వంచు రాధ యొకచే హరికంఠము గౌఁగిలించి తా
నక్కున వ్రాలి చూచుచుమటంచును నించుక మోడిసేయుచుం
జక్కరమోవి యాని నిలజాలక కన్నరమోడ్చి సోలుచుం
బుక్కిటిపీడె మందుకొని ముద్దుల నొద్దిక మాటలాడుచున్. 113

నిరోష్ఠ్యమత్తేభవృత్తము.

గిలిగింతన్నగి కాంతకాంతకృతసంకేతజ్ఞయై యిచ్చఁ జం
చలతాటంకరథాంగగండయుగయై సత్యంక్తచేలాంతయై
చెలరేఁగన్ గతినస్తనాగ్రనఖని ర్హేషాధరగ్రాహియై
గళనాదాంగదఘంటికాకలకలాక్రాంతాంగసేచ్ఛాగతిన్. 114

చ. గళరవ ముప్పతిల్ల బిగికౌఁగిటఁ జన్నుఁ బిక్కటిల్ల నం
దలరిన మావిహిల్ల గడిదేరినవార్తలు గ్రక్కతిల్ల మే
ఖలరొద తారసిల్లఁ దలికన్గొన లించుక సొమ్మసిల్ల నూ
ర్పులు వడిసంఘటిల్లఁ దమిఁ బొంగి లతాంగి చెలంగి పైకొనెన్. 115

ఉ. అంతరతాంతమందుఁ గమలాక్షుఁడు రాధికమోముఁ జూచి యో
వింతలిఁకేమి తెల్ప నొకవేడుకలోఁ బదివేలు వేడ్క లం
తంత ఘటింపనేర్చితి వహా నెఱమోధవు గావె నీవు నీ
వింతను నేరుచున్న ప్రదియింతువె కృష్ణుని లోకులెన్నఁగన్. 116

ఉ. కోమలి యెంత నీవుపయిఁగొన్నను మున్నొక లేనియెమ్మెతో
నామికచేత నే గతులయంద మెఱుంగక యుల్లమంటి నేఁ
డేమని విన్నవింతుఁ దను వెల్లను చారనమాయె నీఋణం
బేమిటఁ దీర్చుకొందు సొలయించితి వన్నిట నన్ను వేడుకన్. 117

క. అన విని రాధిక కృష్ణునిఁ, గనుఁగొని యానవ్వుమోము కళగల చెక్కుల్
నును మోవియుఁ జెలిగన్నులు, గొనబునఁ బలుమారు ముద్దుగొనుచు న్నగుచున్. 118

ఉ. తేరనినిద్రమంపు దగదీఱనియూర్పులపెంపు వచ్చికా
టోఱనిమోవికెంపు చెమటాఱనిచెక్కులసొంపు జాతియుం
జాఱనిపైఁటలోనిబిగిచన్నులక్రొన్నెలవంకగుంపు చె
న్నార నొయారముల్ గులుక నచ్చెలి యప్పడకిల్లు వెల్వడన్ 119

క. ఆనడత నెఱిఁగి యెఱుఁగని, దానివలెనె యాయశోద తా నుండఁ దనుం
దానయి నందుం డడిగినఁ, బోనీ మఱి కేమి యనుచుఁ బొలఁతుక నవ్వన్, 120

క. ఈరీతిఁ గొన్నిదినములు, కూరిమితో రాధ వగలకున్ లోనై యా
శౌరి వసియించి యొకనాఁ, డారమణికి సమ్మతిల్ల నాడి సుముఖుఁడై. 121

గీ. పదిదినములకు మఱలివచ్చెదనటంచుఁ, దల్లిదండ్రులతోఁ జెప్పి యెల్లచెలుల
బూర్వసఖులను బ్రియమున బుజ్జగించి, రాధతోఁగూడ వెడలె నమ్మాధవుండు. 122

చ. రథముపయి న్వసించి కవిరాజులు రాజులు నేస్తకాండ్రు వే
విధముల వెంటరా నమితవేగముతో నతివైభవంబుతో
నధికముదంబుతోఁ దలఁచినప్పుడె ద్వారకఁ జేగుదెంచె దన్
రథగజవాజివీరభటనాథు లెదుర్కొనఁగా మహోన్నతిన్. 123

ఉ. ఇట్లు పురంబుఁ జేరునెడ నేమని తెల్పుదుఁ దోరణాల మే
ల్కట్లను మంచెలన్ బురుజుల న్విడితేరులఁ జప్పరాలయు
ర్కట్ల జవాదివాసనలు ఘుమ్మను బంగరుమెడలన్ జెలంల్
పౌట్లముగా సుమంబులను బోయఁగ నబ్బుర మయ్యె రాధకున్. 124

మ. హరిఁ జూడన్ బురమెల్ల ఘల్లుమనె; నాహా రాధ మాకేడ దా
పురమై వచ్చెనటంచు రుక్మిణి మొదల్ పూఁబోఁడు లేమేమొ యెం
చిరి; శ్రీకృష్ణుఁడు పూర్వపక్షములఁ దా సిద్ధాంతముల్ చేయు నే
ర్పరిగావున్ సరిమిద్దెలోన నిడెఁ బూర్వస్నేహయౌ రాధికన్. 125

మ. పయిపై రుక్మిణిసత్యభామల రమింపంగాఁ బదార్వేలక
న్నియలం గూడఁగ నిర్వికారుఁ డనిన న్నిర్మోహియౌ నిర్జితేం
ద్రియుఁ డౌనన్నను దాళియుండె వెనుక న్నిక్కంబుగా రాధపై
దయవాఁడై యప్పుడున్నచిన్నెలు వృథాతత్త్వంబు లయ్యెం గదున్.

ఉ. చేకొని మంత్రులం గడిరి సీమనిచక్రత ; కార్యఖడ్గము
ల్నీకఁ గువాళ్లయుం గడ్డిమె ; విద్యలఁ జెద్దతనంబులన్ గుల
స్త్రీకులకంబులం దడిరో ; జిన్నెలిఁ కేమన రాధతోడిదే
లోకము గాఁగ నుండె నిఁక లోనలు కానుకఁ దంచు నెంచరే.

చ. కవ విడలేక జక్కవలకైవడి రాధయు మాధవుం డిటుల్
దవులుకయుండఁగాఁ దమరు తాళక రుక్మిణి సత్యభామ జాం
బవతియు మిత్రవిందయును భద్ర సుదంత కళిందజాతయున్
రవరవ నాడుకొంచు నొకరాతిరి లక్ష్మణయింటి కేఁగినన్. 128

చ. పదఁతుక మ్రొక్కి వారికి సపర్యలు సేయుచుఁ దాను వారు నొ
క్కెడ వసియించి నెచ్చెలుల నెవ్వరి నుండఁగనీక యోజనల్
నడుపుచు నీమనం బెగుల నల్వురు నాలుగుమాటలాడఁగా
నుడుకుచు సత్యభామ ఘనయోక్తుల రుక్మిణితోడ నిట్లనెన్. 129

గీ. నన్ను గయ్యాళి యందు రీకన్నె లెల్లఁ, దలియవినవక్క పట్టపుదేవి వీవు
పేర్మి నీతోడి సాటిగాఁ బెనఁగఁజేసె, దానవారాతి పారిజాతంబుతోఁ జిఱు. 130

ఉ. ఎన్నఁటికైన వానిచను విప్పత నమ్మనె కృష్ణ కృష్ణ యా
యున్నదినాలలోన దయయుంచినవానికి తానఁ బెద్దకున్
బిన్నకుఁ గాకయుండ నడపించును ; చేసెడిబాసలంటిమా
యున్న వకంబుగాదు నిజ మించుక లేదు తలంచి చూచినన్. 131

ఉ. ఇంచుక రాధబుద్ధి మనుపే విని వేఁడితి ; వారు వీరుఁ గ
ల్పించిరటంచు నోరదిమి లేదని బొంకెను నాఁడు ; నాఁడె యీ
ట్లించుక యొద్దికైన మన మింతట రా నడపింతుమే యిఁకం
గొంచెములోన దానిపయిఁ గూరిమి తప్పునె ? తప్పె యోజనల్.

వ. అనిన జాంబవతి సత్యభామ కిట్లనియె. 133

ఉ. ఎందుకుఁ దప్పె యోజనలు కృష్ణునితంట లెతింగి దానిపై
నిందఘటింప నేమగును నేఁడవుఁ గా దనువారు లేరగా
కందఁలుఁ గారటంచు నిపు డక్కట రాధిక మేలుగల్గెనా
యందె రమింపఁగావలె నహర్నిశమ్ముం బనియేమి యేరికిన్. 134

వ. అనిన మిత్రవింద జాంబవతితో నిట్లనియె. 135

ఉ. ఎవ్వరికిం బనేమి యని యేటికిఁ బల్కెదు నాఁడు నీవు నే
మెవ్వరమంచు నుల్కితి; మొకించుక నేర్పుల నాటపాటల
న్నవ్వుల లోనుజేయవలె నాఁటికి నాఁటికి గాక రచ్చలన్
రవ్వలఁ బెట్టినన్ మనసు రంజిలసేయునె యెట్టివారికిన్. 136

వ. అనిన భద్ర మిత్రవిందతో నిట్లనియె. 137

ఉ. రచ్చల రవ్వలన్ మనసు రంజిలదంటివి; రాధ కేమిట
న్వచ్చెఁ బ్రతిష్ఠ నేఁడు ; మగువా మనమందఱ మొక్కమాట గాఁ
గచ్చెగ శౌరితోడఁ బలుకన్వలె రాధను మాకుఁ గూడునే
నిచ్చలు మేము గావలెనొ నీ కది కావలెనో యటం చిఁకన్. 138

వ. అనిన సుదంత భద్రతో నిట్లనియె. 139

చ. అదివలె మేము గావలెనొ యం చిపు డాడిన దాని మాను నే ;
యదివలె మీరుఁ గావలె నటంచను ; నింకొక నేర్పు దెల్పెదన్ ;
పదటము లేక నందఱముఁ బద్మదళాక్షుని త్రోవఁ బోక నేఁ
డిదిమొదలున్ దెగించినపుడున్ సమయంబు ఘటింపఁ గావలెన్. 140

వ. అనినఁ గాళింది సుదంతతో నిట్లనియె. 141

చ. సమయము సేయఁ గృష్ణునకు సాగకపోయిన దేమి ; యందుచే
నమరఁగ రాధ కేమికొదువయ్యెను ; చిన్నటనాఁటనుండియున్
దమి తలకెక్కియున్న దయదప్పునె నేర్చిన మేని మందుమం
త్రములను బూని వానికిని దానికి భేదము సేయఁగాఁదగున్. 142

వ. అనిన లక్షణ కాళిందితో నిట్లనియె.

ఉ. మందును మంత్రమంచ నెదు మంత్రము లిప్పుడు పాటిఁదప్పె ; నీ
యందఱు మెచ్చ నే నొకయుపాయముఁ దెల్పెద రాధ చెంతకే
పొందుగఁ జెప్పిపంపుదము " బుద్ధిని బెద్దవు నీవు, నీకు మా
కెందుకు వాదు నీవె తగ నెంచుక దిట్టము సేయు " మంచు నేఁగిన్. 143

వ. అనిన రుక్మిణీరమణీశిరోమణియక్కామినీమణులం గనుంగొని నవ్వుచు నిట్లనియె. 144

ఉ. నిందలు సేయ నెందుకుఁ దృణీకృతి యెందుకు మించనాడఁగా
నెందుకుఁ గాదు కృష్ణుఁ దన నెందుకు మోడిపహించి యుండఁగా
నెందుకు మందు మంత్ర మన నెందుకు దైన్యముతోడ వేఁడుకో
నెందుకు సేవచింతు నొకయిక్కువ యించుక విందు రేనియున్. 145

మ. మనోభోగంబుల నేమితక్కువలుగా మన్నించె నేనేళ్ళకై
నను మాటాడఁడొ బుజ్జగింపఁడొ రతిన్ మల్లాడుచుం దృప్తిగాఁ
దనువుల్ సౌఖ్యము లొందఁజేయఁడొ మహాతాత్పర్య చిత్తంబునన్
మనలోనన్ మనవారె యీర్ష్యలు వహింపన్ వారివే నేరముల్.

సీ. ఒకనిసొమ్మేమి వేఱొక్కనిసొమ్మేమి, చక్కెర కమరునే చిక్కఁదనము
లోకులం గననేమి తా కనుంగొననేమి, వెన్నెల పూనునే విన్నఁదనము
అంత గైకొననేమి యింత గైకొననేమి, యమృతాన కబ్బునే యల్పతనము
చెంత నుండిననేమి చేత నుండిననేమి, విరిబంతి కబ్బునే వెగటుఁదనము

గీ. ఒకతె చవిఁగొన్న లేదె మోవికిని ఓపి, నలుగురును జూడ లేదె నవ్వులకుఁ దెలివి
మాట యొకమాటువిన్నఁ జాల్ మనకు తృప్తి, శౌరికడనుండినను లేదెసంతసంబు. 147

మ. వినుఁ డేవేళను గృష్ణుఁ డేనగరికిన్ వేంచేసెఁ దానెవ్వతెం
గవి మాటాడెను వార లప్పటికిఁ బల్కన్ మేర సర్వజ్ఞుఁడౌ
ఘనుఁ డేలా పారపొచ్చెముల్ సడపు నింకన్ మానుఁ డీవార్త లొ
య్యన నారాధ యొకింత విన్న మనకే యాఁ జిన్నపో హీనముల్.

చ. అన నిది యుక్తమంచు నపు డందఱు సమ్మతిఁజేసికొంచు మె
ల్లనె తమయిండ్ల కేఁగి యొకలాగున నుండిరి వారిమాటలే
యొవరికిఁ బొంచులుండి విని యొద్దికఁ బెంపుడుచిల్క గ్రక్కునన్
దనకుపచింప, రాధ విని తా నది శౌరికిఁ దెల్పఁ గల్పినన్. 149

క. ఈనుడువు లిపుడు వింటివె, యానడుమను నీవు చిలుక నంపిననాఁడే
నానావిధముల నడిగిరి; మానవతీ ! నీదురాక మహి నల్పంబే. 150

వ. అనిన రాధికావధూతిలకం బతిముదంబునఁ గృష్ణునితో నిట్లనియె.

సీ. పల్లెతావులనున్న గొల్లదానిని దెచ్చి, నిధిరత్నములయందు నిలిపినావు
చెలఁగి రాధామాధవులచెల్మి హా యన, బిరుదైనకీర్తిఁ గల్పించినావు
ప్రౌఢలైన కిరీటపతులకన్యల మాని, నన్నుఁ బ్రాణపదముగా నడపినావు
సకలవిద్యారహస్యము తెలుంగఁగఁజేసి, దేహ మానంద మొందించినావు

గీ. నేఁడు నాపాలిదైవంబు నీవె యనినఁ, జాల దీమాట నామహోత్సాహమునకు
నెంతసంతోషపడెదనో యెఱుక లేదు, మొదటి కిటుచేయు సర్వజ్ఞమూర్తి వీవు 152

గీ. ఒకటఁ గొఱఁతయు లేక నే నున్నదాన, నైన నావిన్నపం బిపు డాదరింపు
నీదుపట్టపుదేవులు నేను నీవు, బంతిభుజియింపవలె నేఁడు సంతసమున. 153

చ. అని మఱునాఁడు వారికిఁ బ్రియంబుగ సమ్మతిగాఁగ శౌరి చే
తనె పిలిపించి వారలను దానును గృష్ణునిఁగూడి బంతులై
యనువుగఁ బంచభక్ష్యపరమాన్నములన్ జవు లెంచికొంచు భో
జన మొనరించి ధౌతకరసారసలై ముదమంది రందఱున్. 154

మ. నవరత్నస్థగితంపుసొమ్ములను నానాగంధపుష్పాదుల
న్నవరంగత్కనకాంబరంబులను గాంతల్వింతలై చేరి చు
ట్లు వసింపం గొలువున్నమాధవునిదండ న్నిల్చి యారాధ మ
క్కువతోఁ బల్కెను గప్పురంపునునుబల్కుల్ దళ్కులం జిల్కఁగన్.

మ. పొలుపౌ రుక్మిణిసత్యభామలకు నీపూఁబోండ్లకు న్నాయున్నక
న్నెలకు న్నేఁ జెలికత్తెనై తెలిపెదన్ వీరల్ భవత్ప్రీతికై
కలహం బందఁగ నేల? పంచి వరుసల్ గల్పించి గోపాల వీ
రలరన్ దిట్టము చేసి చేసెదనుమాధ్యస్థంబు నే నిర్వ్యాజన్. 156

చ. ఒకనెల కొక్కమేర వినుఁ డున్నదినంబులలోఁ బదాఱువే
లకును బదాఱునాళ్లు ; లవల న్మతి యార్గురి కాఱునాళ్లు నొ
క్కొకటిగ లక్షణాదులకు నొప్పుగ ; సత్యకు రెండునాళ్లు ; నం
దుకు నొక టెచ్చు రుక్మిణికిఁ దోఁచినచో దయ నిల్పు పెత్తికిన్. 157

గీ. అనుచు నోయక్కలార నే నంటి ననుచుఁ, గోప యంచయుఁ డీమేర కొదువగాదు
సమ్మతిలుఁ డంచుసతుల మొగమ్ముఁ జూచి, హరికి మొదలుగ రాధ యందరకు మ్రొక్కి

క. కూర్చుండు మనుచు రాధం, గూర్చి పడంతుకలు మెచ్చుకొనుచుం బ్రియమున్
గూర్చిపలుకంగఁ గృష్ణుఁడుఁ, గూర్చుండఁగ నిడియె నవ్వుకొనుచుం జెంతన్. 159

ఉ. అంతట వారి వారిని గృహంబులకున్ సెలవిచ్చి రాధికా
కాంతను గృష్ణదేవుఁడు తగనే గరఁగించి చెలంగి వింతకున్
వింతలుగాఁ దమిన్ వరుస వెంబడి నందఱయిండ్ల కేఁగి య
త్యంతవిలాసమార్గముల దక్షిణనాయకుఁ డయ్యె నున్నతిన్. 160

క. విను రాధామాధవకృతి, మనమున నిడి వినినఁ జదివి మఱి వ్రాసిన మె
చ్చిన యాధన్యాత్ములకున్, వనజాక్షుఁ డొసంగు సకలవైభవము దయన్. 161

గీ. అనుచు శుకయోగి తెలుప నజ్జనకవిభుఁడు
కృష్ణుఁడును రాధయును గాక యింకను గలరె
దైవము లటంచు వారలె ధ్యానమునను
దలఁచి మొక్కుచు శుకయోగిఁ గొలిచియుండె. 162

ఉ. కృష్ణయమంత్రిపుత్త్రి ! సుకవీంద్రముఖాంబుజకంజమిత్ర ! శ్రీ
కృష్ణపదాబ్జసంతతవశీకృతచిత్త ! వశీనచిత్తజా !
జిష్ణుసమానభోగ ! గుణచిత్రవిశేష ! గభీరసాగరా !
వైష్ణవసమ్మతప్రకటవస్తువిచారణ ! మంత్రివారణా ! 163

క. చతురతరవచనరచనా, చతురానన ! కవినిధాన ! సంతతదానా !
మితభాషణ ! హితపోషణ !, మతితోషణగుణధురీణ ! మాన్యవిహరణా ! 164

మాలిని. మగదలకులధీరా ! మానినీచిత్తచోరా !
యగణితగుణహారా ! యర్థిరాధాకుమారా !
నిగమవిధివిహారా ! నిత్యసౌఖ్యానుసారా !
సగరభవగభీరా ! చారుశృంగారవీరా !

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల వరప్రసాదలబ్ధ శృంగార కవిత్వవైభవ
ఎలిదిండ్ల తిరువేంగళార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకట
పతినామధేయ ప్రణీతం బైన రాధామాధవ సంవా
దంబను మహాప్రబంధంబునందుఁ సర్వంబును
తృతీయాశ్వాసము.
సంపూర్ణము.

పోతులూరి వీర బ్రహ్మముగారి జీవితము

'భారతాధ్యాత్మిక ప్రభ భాగ్యమెుక్క భరతజాతికగాక యెవ్వరికి గలదు'

అయ్యలారా! విశ్వప్రపంచైక విజ్ఞానఫలదాయిని, వేదకల్పకమున కాలవాలము, సంకల్పమాత్రమున జగన్నిర్మాణ మొనర్పదక్షులగు దపోధనుల కాస్పదము, సత్యగతూదిదిదృతూదీక్షితులైన హరిశ్చంద్రాదు లేలిన పవనభూమి, పరశురామ, ద్రోణ, పాండవేయాది వీరులంగన్న వీరమాత శంకరాది మతాచార్యులకు పుట్టినిల్లు. భువనైకపావని యని ఖ్యాతి నందిన భరతఖండంబున నెందరో మహాత్ములు పుట్టి గిట్టుచున్నారు. మీరు గాంధీమహాత్ముడు తిలక్ మొదలగువారి నెందఱనో చూచుచున్నారు. రామకృష్ణ పరమహంసాదులను విని యున్నారు. రామదాసాదుల జీవితముల నుజదివియున్నారు వారందరిని మితిమీఱిన భూతభవిష్య ద్వర్తమానవేది, అద్వైతవమాంబునిధి, పక్కా వేదాంతి గృహస్థాశ్రమములో వుండి పరతత్వమెఱింగిన బ్రహ్మవేత్త అతని కాలజ్ఞానవచనమునుజూచి వేదాంగవేత్తలు విభ్రాంతులైనారు. తత్వజ్ఞాన వైదుషి, గృహస్థాశ్రమమందుండియే నిత్యశుద్ధిగా నెఱపిన వైష్ణవ సంపత్తి, యోగీంద్రులు తలక్రిందు లగుట జూపిన మహత్త్వము, వేనోళ్ల పొగడని వేదాంతులే లేరు. అమ్మహానీయుని నిప్పటి నెఱింగిన వారు వేళ్ళమీద లెక్క పెట్టదగినట్లుగా నున్నారు. అతడే పోతులూరి వీరబ్రహ్మపరమయోగి ఆ తత్త్వవేత్తజీవితచారిత్రము జనసామాన్యమునకు సుబోధకమగునటుల సులభశైలిలో యించుమించు 200 పుటలలో సమకూర్చి ప్రచురించినాము. దానింజదివినవాడే ధన్యుడు నేడే చదువ యత్నింపుడు. దానివలన నీవొందు ఫలితము మున్ముందు తెలియగలదు.

వెల రు 1-0-0

పొందుగఁ బ్రొద్దుపోకలకుఁ బూనితి వేనియు మేము నేరమా
యందఱవంటిముచ్చటలు నాటలు పాటలు నోటిమాటలున్. 42

క. చిన్నప్పుడె యెడఁబాయక, కన్నుల నిన్నెపుడుఁ జూడఁగలిగుండును నేఁ
డెన్నంగ నీదుసముఖము, గ్రొన్నెలపాదు పయ్యె గగనకుసుమం బయ్యెన్ 43

చ. అరమరలేక నీకొఱకు నల్లికబిల్లికగా వసింతు మి
ద్దఱ మపు డెవ్వరున్ మనలఁ దాఁకి తలంపరు నేఁడు వింటివో
మఱి వినలేదొ యీజనులమాటలు వాడల నాడ నాడ నీ
పరువులు చూచి నాపయిని పాపముఁ గట్టి రిఁకేమి తెల్పుదున్. 44

క. మచ్చరమున నొకరనుకొన, నొచ్చెము నాయందుఁ గలదె యొకనాఁడైనన్
ముచ్చటగా నినుఁ గాఁగిఁట, గ్రుచ్చితినో లేనిచోరవకుం జొచ్చితినో 45

క. నే నిందుకొఱకె నవ్వస, నా నోడుదు పట్టినింద లందితి నయ్యో
యైన దిఁక నాయె నందుకె, పూనుద ముందఱకుఁ గన్ను పొడిచినరీతిన్. 46

క. నామనసులోనికోరికి, సీమజనంబులె నిజంబు చేసిరి మన కీ
నీమం బెందుల కీవలి, కేమాయెను గొదవ లోకు లిటులాడుటచేన్. 47

సీ. చూడ నేర్చిననాఁడె సొలపుగా మునుమున్నె, చేరంగ ననుఁ గటాక్షించినావు
నవ్వ నేర్చిననాఁడె ననువుగాఁ దొలుదొల్త, నాతోడ నగవులు నవ్వినావు
పల్క నేర్చిననాఁడె భావంబుగా ముందు, నత్తత్త రమ్మని యాడినావు
నడవ నేర్చిననాఁడె నమ్మికగాఁ దొల్త, దొడరి చేపట్టి కాల్ద్రొక్కినావు
నాఁడు సేయనిరోజన నేఁడు గలదె మఱుఁడు దైవంబు సాక్షులు మనమనములు
విను సదాచారనిరతులు విబుధులైన, ఘనులు తారాశశాంకులు గారె మనకు. 48

చ. అన విని రామ రాను యిటు లాడఁగఁ జెల్లునె నీకుఁ గాక నా
మన సరయందలంచితివొ మక్కువతోఁ గరుణించి నీవు పెం
చినతను వింత నీ వగడుసేసిన కాదనువార లెవ్వ రిం
దున కొడిగట్టినన్ వెనక దోసము గాదఁటె రాధికామణీ. 49

క. నీతోడఁ జర్చసేయఁగ, బోతే నామనసు కొకటి పొడమినఁ బోదమున్
నీతోడఁ బలుకరా దిఁక, వాతప్పితి మొదలఁ బడుచువాఁడను నేనున్. 50

క. అని పలుకగ నాడి యంతనె, తవసంగడికాండ్రు పిలువ, దానాపలుకుల్
విని హో యని యెలుఁగిచ్చుచు, వనజాక్షుఁడు వెడలె మగల వచ్చెద ననుచున్.